# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 28, అక్టోబర్ 2023 16 పేజీలు




## కరీంనగర్ కలెక్టర్, కమీషనర్ బదిలీ



కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: ఎన్నికల వేళ రాష్ట్రంలో మరో ఇద్దరు అధికారులపై బదిలీ వేటు పడింది. ఇప్పటికే రాష్ట్రంలో 20 మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై బదిలీ వేటు వేసిన కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా మరో ఇద్దరిపై బదిలీ వేటు వేసింది.



2లో...

## గతంలో సిరిసిల్ల ఎట్లుండే...
# ఇప్పుడు ఎట్లా ఉంది

- మన కళ్ల ముందే మారిపోయింది
- నేను ప్రజలకు పనికొచ్చే మనిషిని
- ప్రజలకు ఇష్టం ఉంటే గెలిపించుకుంటారు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు
- సిరిసిల్లలో యువ ఆత్మీయ సమ్మేళనం




2 లో..

సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 27, ప్రభాతవార్త: 2014 కంటే ముందు సిరిసిల్ల ఎట్లా ఉందో.. ఇప్పుడు ఎట్లా ఉందో ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు పిలుపునిచ్చారు. శుక్రవారం సిరిసిల్లలో పట్టణ శాఖ ఆధ్వర్యంలో యువ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటిఆర్ మాట్లాడుతూ కొన్ని రాజకీయ పార్టీలు ఏం పని చేసినా చేయకపోయిన ఉన్నవి లేనట్టు లేనివి ఉన్నట్లు సోషల్ మీడియాలో చూపెడుతూ యువతను దారి మళ్ళిస్తున్నారని తెలిపారు.

## బిజెపి కంచుకోట హవా కొనసాగేనా...?




2 లో..

ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు బిజెపి నుండి గట్టి పోటీ తప్పదా...?

కోరుట్లలో హ్యాట్రిక్ జోష్‌లో బిఆర్ఎస్

కాషాయ జెండా ఎగురేసేందుకు బిజెపి ప్రయత్నం

మెట్‌పల్లి - ప్రభాతవార్త : ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో రసవత్తరమైన పోరు తప్పదా...? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఎందుకంటే ఈసారి జరిగే ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు బిజెపి నుండి గట్టి పోటీ ఉంటుందన్న ప్రచారం రాజకీయావర్గంలో జోరుగా కొనసాగుతుంది.

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో
## ఆకస్మిక తనిఖీ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త : ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి పి.శ్రీధర్ శుక్రవారం సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు రికార్డ్సును, మందుల స్టోర్ రూంను, వార్డులను పరిశీలించారు.



8లో...

## ఎన్నికల విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్
- ఎన్నికల వ్యయ వివరాల నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష



2లో...


పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికలలో అధికారులు తమ ఎన్నికల విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

## మేడిగడ్డ బ్యారేజ్ నష్టానికి.. సిఎం కేసిఆరే పూర్తి బాధ్యత వహించాలి

2 లో..

### మావోయిస్టు జె.ఎం.డబ్ల్యు.పి డివిజన్ కమిటీ కార్యదర్శి.. వెంకటేష్

జమ్మికుంట, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో గడిచిన 10 సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రజానికానికి చేసిన అభివృద్ధి కన్న ముఖ్యమంత్రి కేసిఆర్ కుటుంబమే అన్ని విధాల బాగుపడిందన్నారు. అంతేకాక మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిన సంఘటనకు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పూర్తి బాధ్యత వహించాలని మావోయిస్టు పార్టీ జయశంకర్ భూపాలపల్లి- మంథని- వరంగల్- పెద్దపల్లి డివిజన్ కమిటీ కార్యదర్శి కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ శుక్రవారం విలేకరులకు పంపిన ఒక లేఖలో డిమాండ్ చేశారు.



# గతంలో సిరిసిల్ల ఎట్లుండే... ఇప్పుడు ఎట్లా ఉంది

మొదటి పేజీ తరువాయి..

పార్టీ శ్రేణులు 30 రోజుల పాటు సోషల్ మీడియాను ఎదుటి వారి కంటే పవర్‌ఫుల్‌గా వాడలన్నారు. సిరిసిల్ల పట్టణంలో మన రోడ్లు, అంబేద్కర్, గాంధీ, నేతన్నల జంక్షన్‌లు, బైపాస్ రోడ్లు, కాలేజీలు అప్పుడు ఎలా ఉన్నాయి...ఇపుడు ఎలా ఉన్నాయో సెల్ఫీలు దిగి పెట్టలన్నారు. మన కండ్ల ముందరే సిరిసిల్ల పూర్తిగా రూపురేఖలు మారిపోయాని తెలిపారు. ఒకనాడు సిరిసిల్ల అంటే ఉరిసిల్లగా ఉండేదని గోడలపై ఆత్మహత్యలు చేసుకోవద్దని రాతలుండేవని తెలిపారు. ప్రస్తుతం మెరుగుపడిన నేతన్నల పరిస్థితి ఎలా ఉందో ఇంటింటికి తెలుపాలన్నారు. నేను ప్రజల మనిషినని, సిరిసిల్లకు పనికొచ్చే మనిషినని అందుకే ఎన్నికల్లో పైసలు, మందు పంచకుండ ప్రజల ఓట్ల దీమాతో గెలిచివస్తానని ధైర్యంతో చెప్పడం జరిగిందన్నారు. ప్రజలకు ఇష్టం ఉంటే గెలిపించుకుంటారని ఆ నమ్మకం విశ్వాసం తనకు ఉందన్నారు. సిరిసిల్ల ప్రజల ఆశీర్వాదంతోనే రాజకీయంగా తనకు గుర్తింపు వచ్చిందని కెటిఆర్ తెలిపారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగ రేవంత్ రెడ్డి ఎప్పుడు జైలుకు పోతడో తెలువదని ఆయన ఎన్నికల గ్యారంటీలు ఇస్తున్నాడని విమర్శించారు. ఎన్నికల్లో డబ్బులు పంచుతూ దొరికిన రేవంత్ రెడ్డి ఏ క్షణంలోనైనా జైలుకు వెళ్ళవచ్చని తెలిపారు. డబ్బులు పంచుతూ దొరికిన రేవంత్ రెడ్డి ఎన్నికల గ్యారంటీని ఎవరు నమ్మరని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని పాతర వేస్తారన్నపుడే అనివార్య పరిస్థితుల్లో దిక్కులేక విద్యార్థుల బలిదానాలతో ఆనాడు తెలంగాణ రాష్ట్రం వచ్చిందితప్ప మర్యాదాగా ఇవ్వలేదన్నారు. ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఒక్కసారి అవకాశం ఇవ్వండంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారని 11 సార్లు అవకాశం ఇస్తే దగా చేశారని మండిపడ్డారు. బిజెపి 2014లో మోడి జనదన్ ఖాతాల్లో 15 లక్షలు వేస్తానని






చెప్పి ఇప్పటి వరకు వేయలేదని విమర్శించారు. డిజిల్, పెట్రోల్ దరలను పెంచిన నరేంద్ర మోడి దేవుడాని ప్రశ్నించారు. తెలంగాణలో విద్యుత్, వ్యవసాయం ఏ రంగం తీసుకున్న తొమ్మిదిన్నర సంవత్సారాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూడలనుకున్న వారికి కనిపిస్తుందని కాంగ్రెస్, బిజెపి నాయకులకు కండ్ల కనిపించడం లేదంటూ కెటిఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు అందరు సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌లోనే అభివృద్ధి జరిగిందంటుండగా సిరిసిల్ల నాయకులకు మాత్రం కనిపించడం లేదని ఆరోపించారు. సిఎం కెసిఆర్ నాయకత్వం మానేరును సజీవ దారగా మార్చిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విదంగా సిరిసిల్లలో నేతన్నల కోసం వర్కర్ టూ ఓనర్ పథకాన్ని తెచ్చామని తెలిపారు. ఇక్కడ జరిగిన అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్, బిజెపి వాల్లకు కనిపించడం లేదంటూ మండిపడ్డారు. కేవలం ఎన్నికల సమయంలో ఓట్లు దండుకోవడానికే కుల, మతాలు పేరుతో ముందుకు వస్తున్నారని విమర్శించారు. కులం మతం కాదు గుణం ఉన్నావారిని వారిని చూసి ఓట్లు వేయాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. అభివృద్ధి నా కులం..సంక్షేమం నా మతం అని పెర్కోన్నారు. విజన్ ఉన్న నాయకుడు ప్రతిపక్షంలో ఒక్కడైనా ఉన్నడా.. ఎన్నికలు అనగానే ఆగం కాకుండ ఆచితూచి అడుగులు వేయలన్నారు. ఇంటింటికి వచ్చి ఇది చేస్తాం అది చేస్తామంటూ వస్తారని మాకు సిఎం కెసిఆర్, రామన్న ఉన్నాడని చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సుంకపాటి మనోజ్, సబ్బని హరీష్, సికిందర్, రాజు తదితరులున్నారు.

## మేడిగడ్డ బ్యారేజ్ నష్టానికి..
# సిఎం కేసిఆరే పూర్తి బాధ్యత వహించాలి

మొదటి పేజీ తరువాయి..



భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ వద్ద నిర్మించిన లక్ష్మీ బ్యారేజ్ అంతరాష్ట్ర వంతెన 19,20,21వ పిల్లర్ల మధ్య 30మీటర్ల పొడవున వంతెన కుంగిపోయిన విషయం అందరికి తెలిసిందేనన్నారు. రాష్ట్ర ప్రజల ప్రజాధనం వేలకోట్ల రూపాయలు ఖర్చుచేసి, మేడిగడ్డ బ్యారేజ్‌ని ఎల్ఎన్‌టి సంస్థ నిర్మించి కేవలం మూడు సంవత్సరాలు అయిందని, దీన్ని 2016 మే 2వ తేదిన నిర్మాణం చేపట్టి 2019 జూన్ 21న దీన్ని ప్రారంభించారని మావోయిస్టు నేత తన లేఖలో పేర్కొన్నారు. ఈ బ్యారేజ్ అనతికాలంలోనే కూలిపోవడానికి కారణం ముఖ్యమంత్రి కేసిఆర్ కుటుంబం పెద్ద మొత్తంలో కమీషన్లు తీసుకోవడంతో ప్రాజెక్టు నిర్మాణం నాసిరకంగా నిర్మించడం జరిగిందన్నారు. ప్రాజెక్టు నిర్మిస్తున్న సమయంలోనే అనేక చోట్ల దానికి పగుళ్లు ఏర్పడ్డాయని, ఈ విషయం బయటకు రాకుండా.. ఈ ప్రవంచానికి తెలియకుండా ప్రజలను, ప్రజాసంఘాలను, బూర్జువ రాజకీయ పార్టీలను సైతం ప్రాజెక్టు దరిదాపుల్లో రానివ్వకుండా పోలీస్ ఫోర్స్‌ను పెట్టి ముందస్తుగా అరెస్టులు చేసి ధర్నాలు చేయకుండా, ర్యాలీలు చేయకుండా విషయం బయటకు రాకుండా పాలక ప్రభుత్వం అనిచివేసిందని వెంకటేష్ తన లేఖలో దుయ్యబట్టారు. చివరకు ప్రజాస్వామ్యంలో పత్రిక స్వేచ్ఛను కూడా కాలరాస్తూ మీడియాను బెదిరించి కంట్రోల్ చేసారని వెంకటేష్ తన లేఖలో ఆరోపించారు. ఆంధ్ర పాలకులు, పెద్ద మనుషుల ఒప్పందంలో ఆంధ్రలో కలుపుకుని, తెలంగాణ నీళ్లు, నిదులు, నియమకాలతో పాటు వనరులన్నింటిని దోపిడి చేయడంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావాలని సబ్బండ వర్గాల ప్రజలు పోరాడి, వేలాది మంది ప్రాణ త్యాగం చేసి తెలంగాణ సాధించుకున్న విషయాన్ని మావోయిస్టు నేత వెంకటేష్ తన లేఖలో వివరించారు. తెలంగాణను సాధించుకున్నప్పటికి మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్‌తో పాటు ఇతర నిర్మాణాలు సైతం ఆంధ్ర కాంట్రాక్టర్లకు ఇచ్చి అందినంతగా కమీషన్లు దండుకున్నారని తన లేఖలో ఆరోపించారు. ఈ బ్యారేజ్ నిర్మాణానికి ప్రజల వంటపొలాలను, సాగుభూములన్నింటని నయాన, భయాన, లొంగదీసుకుని, బలవంతంగా భూములు లాక్కున్నారని, ఆ ప్రాంత స్థానికులకు అక్కడ న్యాయం జరగలేదన్నారు. తెలంగాణ ప్రజల కష్టార్జితంతో భారీ హంగులు, ఆర్భాటాలతో బ్యారేజ్ నిర్మించామని, కోటి ఎకరాలకు నీళ్లు అందిస్తున్నామని చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలు దగ్గర పడడంతో ఒక లక్ష రూపాయల రుణమాఫీ చేసారు కానీ, రైతుల అప్పులు తీరలేదని, రైతుల ఆత్మహత్యలు ఆగలేదని వెంకటేష్ తన లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్మాణమైన నాసిరకం ప్రాజెక్టులకు పూర్తి బాధ్యత కేసిఆర్ కుటుంబానిదేనని వెంకటేష్ తన లేఖలో హెచ్చరించారు.

# బిజెపి కంచుకోట హవా కొనసాగేనా...?

మొదటి పేజీ తరువాయి..

ఇప్పటికే కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తనయుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ ఈ ఎన్నికల బరిలో ఉన్నారు. ప్రచారం సైతం ప్రారంభించారు. ఇకపోతే బిజెపి నుండి నిజామాబాద్ ఎంపి అర్వింద్ ధర్మపురి ఎన్నికల రేసులో ఉన్నారు. పాత మెట్‌పల్లి నియోజకవర్గంలో ఈ ప్రాంతం బిజెపి కంచుకోటగా ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుత కోరుట్ల నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి ధర్మపురి అర్వింద్ తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

**కోరుట్లలో హ్యాట్రిక్ జోష్‌లో బిఆర్ఎస్...** కోరుట్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ మూడు సార్లు గెలిచి హ్యాట్రిక్ జోష్‌లో ఉంది. ఇప్పటి వరకు కోరుట్ల నియోజకవర్గం నుండి కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మూడు సార్లు గెలిచి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రికార్డు సృష్టించారు. ప్రస్తుతం ఆయన కుమారుడు డా.కల్వకుంట్ల సంజయ్ బిఆర్ఎస్ పార్టీ తరుపున కోరుట్ల నియోజకవర్గం బరిలో ఉన్నారు. ఇప్పటికే అయన ఎన్నికల ప్రచారం ప్రారంభించి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నంలో ఉన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, కోరుట్ల నియోజకవర్గంలో తన తండ్రి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చేసిన అభివృద్ధిని వివరిస్తూ జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు.

**కాషాయ జెండా ఎగురవేసేందుకు బిజెపి యత్నం...** కోరుట్ల నియోజకవర్గంలో ఈ సారి ఎన్నికల్లో ఎలాగైనా కాషాయ జెండా ఎగురవేసేందుకు బిజెపి ప్రయత్నం చేస్తోంది. బిఆర్ఎస్ అభ్యర్థికి గట్టి పోటీ ఇచ్చే విధంగా నిజామాబాద్ ఎంపి అర్వింద్ ధర్మపురిను పార్టీ అధిష్టానం ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా బరిలో ఉంచింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డును నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయడం ఇక్కడ బిజెపి మరింత పుంజుకోవడానికి దోహదం చేసినట్లయింది. ఈ జోష్‌లోనే బిజెపి ఇక్కడ ఎలాగైనా పాగా వేసేందుకు సిద్ధమైంది. ఇప్పటికే కోరుట్ల నియోజకవర్గంలోని అన్ని మండలాలకు ప్రత్యేక ఇంచార్జిలను నియమించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు.

**కోరుట్ల నియోజకవర్గంలో రసవత్తరమైన పోరు తప్పదా...?**

ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో రసవత్తరమైన పోరు ఉంటుందని రాజకీయ నాయకులు అభిప్రాయపడుతున్నారు. బిఆర్ఎస్ పార్టీకి బిజెపి పార్టీల మధ్య పోరు ఉంటుందని రాజకీయ విశ్లేషకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. నిజామాబాద్ ఎంపి అర్వింద్ ధర్మపురి అధిష్టానం నిర్ణయం మేరకు కోరుట్ల నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తుండడం వల్ల బిఆర్ఎస్ అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌కుమార్ బరిలో ఉండడం వల్ల ఎన్నికలు వాడివేడిగా జరిగేందుకు కోరుట్ల నియోజకవర్గం వేదిక కానున్నట్లు తెలుస్తోంది. కాగా ఇదిలా ఉండగా ఇటీవల మెట్‌పల్లి పట్టణంలో పద్మశాలి సంఘం నాయకులు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి తమ పద్మశాలి వర్గం నుండి అభ్యర్థిని ఎన్నికలలో బరిలో ఉంచేందుకు అవసరమైన కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. పద్మశాలి వర్గానికి చెందిన సాంబారి ప్రభాకర్ కోరుట్ల నియోజకవర్గం నుండి బిజెపి టికెట్ ఆశించి అతనికి కాకుండా ఇతరులకు టికెట్ కేటాయించడం పట్ల అతిపెద్ద సామాజిక వర్గమైన పద్మశాలి సంఘం నాయకులు సాంబారి ప్రభాకర్‌ను స్వతంత్ర్య అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉంచి గెలిపించుకోవాలన్న ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

# కరీంనగర్ కలెక్టర్, కమిషనర్ బదిలీ

మొదటి పేజీ తరువాయి..

కరీంనగర్ కలెక్టర్ డాక్టర్ బి.గోపి, కరీంనగర్ సీపీ సుబ్బారాయుడుని బదిలీ చేస్తూ ఈసీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇద్దరిపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా బదిలీ చేస్తున్నట్లు ఈసీ పేర్కొంది. వేటుకు గురైన కలెక్టర్, కమీషనర్‌లను సాధారణ పరిపాలన శాఖకు(జీఏడీ) రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. కాగా రాష్ట్రంలో పలువురు అధికారులు బీఆర్ఎస్‌కు కొమ్ముకాస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపణలు గుప్పిస్తున్న తరుణంలో తాజాగా కరీంనగర్ కలెక్టర్, సీపీపై బదిలీ వేటు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. జిల్లా కలెక్టర్, కమిషనర్‌పై ఒకేసారి వేటు పడటం కరీంనగర్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.





# ఎన్నికల విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి..

శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ జిల్లా ఎన్నికల వ్యయ నోడల్ అధికారిని సి.శ్రీమాలతో కలిసి ఎన్నికల వ్యయ వివరాల నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులు ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్, వీడియో సర్వేలెన్స్, వీడియో వ్యూయింగ్ టీం, అకౌంటింగ్ టీం, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్‌లతో సమీక్షించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతీ ఒక్కరికి సమానమైన హక్కు కల్పిస్తూ పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల పరిశీలక బృందాలు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన మేరకు నియోజక వర్గంలో ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్, వీడియో సర్వేలెన్స్, వీడియో వ్యూయింగ్ బృందాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఎన్నికల సమయంలో జరుగుతున్న ఉల్లంఘనలను, నగదు, మద్యం పంపిణీలను గుర్తించడం, రిపోర్టు చేయడం, ఆధారాలు సేకరించడం, రికార్డ్ చేయడం చాలా కీలకమని అన్నారు. ఎన్నికలకు సంబంధించి అక్రమ నగదు, మద్యం పంపిణీ అరికట్టడమే మన లక్ష్యమని, సాధారణ ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వీలైనంత వరకు జాగ్రత్త వహించాలని అన్నారు. ప్రస్తుతం పంట దిగుబడి వచ్చే సమయం వస్తున్నందున రైతులు పంట డబ్బులు తీసుకునే అవకాశం ఉందని వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా రైతులు రశీదు దగ్గర ఉంచుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా ఎన్నికల వ్యయ నోడల్ అధికారి సి.శ్రీమాల మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు ఎన్నికల వ్యయం వివరాల నమోదు ఒక అంశమైతే, ఎన్నికల నోటిఫికేషన్ నుంచి కౌంటింగ్ ముగిసే వరకు మరో ఎత్తుగా ఉంటుందని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు, మాస్టర్ ట్రైనర్ రాంమోహన్, కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్, వీడియో సర్వేలెన్స్, వీడియో వ్యూయింగ్ టీం, అకౌంటింగ్ టీం, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్‌లు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించుకోవాలి

**ఎల్లారెడ్డిపేట సీఐ కె.శశిధర్‌రెడ్డి**
**గంభీరావుపేట మండలంలో**
**కేంద్రసాయుధ బలగాలతో కవాతు**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని ఎల్లారెడ్డిపేట సీఐ కె. శశిధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గజసింగవరం, రాజేశ్వర్‌రావునగర్, ముస్తాఫనగర్ గ్రామాలలో కేంద్రసాయుధ బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి సంఘటనలు జరగకుండా మండలంలోని సమస్యాత్మక గ్రామాలలో కవాతు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎలాంటి చర్యలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగే విధంగా ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై మహేష్‌లతో పాటు కేంద్ర సాయుధబలగాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు కవతు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కవతు నిర్వహిస్తున్న పోలీస్ బలగాలకు స్థానిక ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు దారిపొడువున నిలిచి స్వాగతం పలికారు.

## ఓపెన్ హౌస్ నిర్వహణపై విద్యార్థులకు అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అమరవీరుల సంస్కరణ దినోత్సవాలలో భాగంగా ఓపెన్‌హౌస్ నిర్వహనపై విద్యార్థులకు శుక్రవారం గంభీరావుపేట పోలీస్‌స్టేషన్‌లో అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ఎస్సై మహేష్ ఇట్టి కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ, రిసెప్షన్, స్టేషన్ రైటర్ విధులు, విహెచ్ఎఫ్ సెట్, టెలికాన్ఫరెన్స్, ఆన్‌లైన్ ఎఫ్ఐఆర్, పార్టు మ్యాప్ ఆయుధాలు భద్రపరుచు రూమ్, తదితర ఆయుధాల గూర్చి విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. టీఎస్ కాప్ అందులో ఉన్న పూచర్స్, సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాలు, వివిధ రకాల బందోబస్తు, పోగొట్టుకున్న ఫోన్ సిఇఐఆర్ అప్లికేషన్ ద్వారా దొరికే విధానం, ఫింగర్ ప్రింట్ డివైస్, డ్రంక్ అండ్ డ్రైవ్ మిషన్ విధానంపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలు రాష్ట్రంలో అమలు కావడం లేదు

**బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి భోగ శ్రావణి**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



కేంద్రం ప్రవేశపెడుతున్న పథకాలు రాష్ట్రంలో అమలు కావడం లేదని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి భోగ శ్రావణి అన్నారు. జగిత్యాల పట్టణంలోని స్థానిక 8వ వార్డు రవీంద్రనాథ్‌ఠాగూర్ కాలనీలో గడపగడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన జగిత్యాల నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి భోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న, జగిత్యాల రూరల్ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు పత్తి రామేశ్వరి, పట్టణ ఉపాధ్యాక్షులు గాదాసు రాజేందర్, ఉపాధ్యాక్షురాలు మల్లీశ్వరి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇట్నేని రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కౌడు వెంకటి, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దల గంగరాజు, బూత్ అధ్యక్షులు కారుపాక శ్రీనివాస్, బైరి రాజేందర్, రాపర్తి రాజు, చిట్ల గంగారెడ్డి, కంకణాల వంశీ, శేఖర్, గాండ్ల శంకర్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసులకు వ్యాసరచన పోటీలు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల సంస్మరణ భాగంగా ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా సంస్మరణ కార్యక్రమాలను అక్టోబర్ 21 నుండి జాతీయ ఐక్యత దినోత్సవం అక్టోబర్ 31 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ తెలిపారు. కేటగిరి 1 కానిస్టేబుల్ అధికారి నుండి ఎఎస్ఐ స్థాయి అధికారి వరకు పోలీసులకు పని జీవిత సమతుల్యత, కేటగిరి 2 ఎస్సై స్థాయి అధికారి, పై స్థాయి అధికారులకు సమాజంలో లింగ సమానత్వాన్ని కాపాడడంలో పోలీస్ పాత్ర. అనే అంశాల మీద పోలీసులకు వ్యాసరచన పోటీలు 28 అక్టోబర్ 2023 రోజున నిర్వహించబడుతాయని తెలియజేశారు. ఓపెన్ హౌస్ కార్యక్రమం కార్యక్రమాన్ని 30 అక్టోబర్ 2023 రోజున నిర్వహించడం జరిగిందన్నారు. సైకిల్ ర్యాలీ ఈ నెల 31వ తేది నాడు ఉదయం 7 గంటలకు నిర్వహించడం జరుగుతుందని జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ నుండి న్యూబస్టాండ్ మీదుగా కరీంనగర్ పాల డైరీ నుండి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ మీదుగా నూతన జిల్లా పోలీస్ కార్యాలయం వరకు నిర్వహించడం జరుగుతుందని ఇందులో పోలీసులతో పాటు అధిక సంఖ్యలో యువత, విద్యార్థులు పాల్గొని సైకిల్ ర్యాలీని విజయవంతం చేయాలని అన్నారు.

## పసుపు రైతులను మోసం చేసింది ముమ్మాటికీ బిఆర్ఎస్ పార్టీయే

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.భోగ శ్రావణి**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

ధర్మయుద్ధంలో జగిత్యాల నియోజకవర్గంలో వికసించేది కమలమే-ఎగిరేది కాషాయ జెండా అనే విషయం గుర్తుంచుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి అన్నారు. జగిత్యాల పట్టణంలోని కమల నిలయంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై శుక్రవారం జగిత్యాల పట్టణంతో పాటు, జగిత్యాల రూరల్ మండలం సంఘంపెల్లి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో యువకులు, మహిళలు, పెద్దలు బిజెపి పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ బిజెపి వసుదైక కుటుంబమని, ఈ కుటుంబంలోకి వచ్చినందుకు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కొందరు నాయకులు తనను ఎదుర్కొనే ధైర్యం లేక నా కుటుంబంపై అబద్ధపు అసత్య ప్రచారం చేయడం విచారకరమన్నారు. బిజెపి పార్టీ రోజురోజుకు జగిత్యాల నియోజకవర్గంలో బలోపేతం అవుతుందని అది చూసి ఓర్వలేకనే తనకు వస్తున్న ఆదరణను జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. బిజెపి ప్రకటించిన మొదటి లిస్ట్‌లో 52 మందికి గాను 13 మంది మహిళలకు సీట్లు కేటాయించారని, అందులో ఉమ్మడి జిల్లా నుంచి నలుగురు మహిళలకు అవకావం దక్కగా, జగిత్యాల నియోజకవర్గం నుంచి బలహీనవర్గాలకు చెందిన మీ బిడ్డగా ఇక్కడ బిజెపి తనకు అవకాశం ఇచ్చిందన్నారు. ఎన్నికల్లో పసుపు బోర్డు తెస్తానని హామీ ఇచ్చిన మాజీ ఎంపి కవిత బిఆర్ఎస్ నాయకులు పసుపు రైతులకు అన్యాయం చేశారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం స్పయిస్ బోర్డు అరవింద్ అన్న తెచ్చారని జాతీయ పసుపు బోర్డును సాధించి పసుపు రైతులకు అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ, రూరల్ మండలం అధ్యక్షులు వీరబత్తిని అనిల్, నలువాల తిరుపతి, బూత్ అధ్యక్షులు అంకతి సత్యంతో పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలంలోని ఎల్లాపూర్ గ్రామానికి చెందిన బెస్తపు మహేందర్(27) అనే యువకుడు శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. మృతుని కుటుంబ సభ్యుల నుండి ఫిర్యాదు అందలేదని ఫిర్యాదు రాగానే కేసూ నమోదు చేసి విచారణ చేస్తామని ఎస్ఐ తెలిపారు.

## హుజురాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా వొడితల ప్రణవ్‌బాబు

**రెండు నెలల క్రితమే చెప్పిన వార్త దినపత్రిక..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరో నెల రోజుల్లో జరుగనున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఏఐసిసి అధిష్టానం ఎట్టకేలకు వొడితల ప్రణవ్‌బాబుకు కేటాయించింది. (రెండు నెలల క్రితమే వార్త దినపత్రిక హుజురాబాద్ ప్రాంతానికి చెందిన రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి యువనేత రాబోతున్నట్లు వార్త పత్రికక ఆనాడే వెల్లడించింది.) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంపై అన్ని రాజకీయ పార్టీలు ప్రత్యేక దృష్టితో వ్యవహరిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని బిఆర్ఎస్ అధిష్టానం నెలరోజుల క్రితమే ప్రకటించగా, కొద్ది రోజుల క్రితం భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఈటల రాజేందర్‌కు హుజురాబాద్‌తో పాటు గజ్వేల్‌లో రెండు స్థానాలలో పోటి చేయనున్నట్లు బిజెపి అధిష్టానం ప్రకటించింది. హుజురాబాద్ నియోజకవర్గంలో ఇప్పుడు అసలు సిసలైన త్రిముఖ పోటీ మూడు రాజకీయ పార్టీల మధ్యన శనివారం నుండి ప్రజల్లోకి దూసుకుపోనున్నారు. ప్రణవ్‌బాబుకు కాం గ్రెస్ టికెట్ కేటాయించడంతో నియోజకవర్గంలోని పలు రాజకీయ పార్టీలకు చెందిన నేతలు శుక్రవారం రాత్రి 9.00గంటలకు ముందే సింగపూర్‌లోని ప్రణవ్‌బాబు ఎన్నికల కార్యాలయం ముందు బారులు తీరారు.

## అక్రమంగా గుడుంబా, మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**ఎక్సైజ్ సిఐ అక్తరుద్దీన్**

జమ్మికుంట, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రంలో సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జమ్మికుంట ఎక్సైజ్ స్టేషన్‌లో పరిధిలోని 3 మండలాలైన జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలల్లో అక్రమంగా గుడుంబా, మద్యం విక్రయాలు జరిపిన వ్యక్తులపై ఎన్నికల నియమ, నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సిఐ ఎండి అక్తరుద్దీన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు మూడు మండలాలలో దాడులు నిర్వహించి 70 కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. 29 లీటర్ల నాటు సారాయి, 2999లీటర్ల బెల్లం పానకం, 119 కిలోల బెల్లం, 22.86 లీటర్ల అక్రమ మద్యం బాటిల్లను, 26 లీటర్ల బీరు బాటిల్లను స్వాధీన పరుచుకున్నామని తెలిపారు. అంతేగాక రెండు టివిఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. 128 మందిని అక్రమంగా మద్యం నాటు సారాయి అమ్ముకుండా ముందుస్తుగా తహశీల్దార్ ల ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు. అక్రమంగా మద్యం, నాటు సారాయి, గంజాయి సరఫరా చేయడం, అమ్మటం జరిగినట్లయితే దానికి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్న ఆ వివరాలను ఎక్సైజ్ సిఐ ఎండి అక్తరుద్దీన్ నెంబర్ 8712658812 సమాచారం ఇవ్వాలని కోరారు. ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుల ఇంటింటా ప్రచారం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలపై కాంగ్రెస్ నాయకులు గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ ఆధ్వర్యంలో గడపగడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సోనియాగాంధీ ప్రకటించిన విధంగా ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తుందని, ప్రతీ ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతీ ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలన్నారు. కెసిఆర్ ప్రభుత్వ హయంలో అమలు కాని హామీలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పాలకులకు ఓటుతో సరైన బుద్ధి చెబుతాం : గుగ్గిళ్ల రవిగౌడ్

**ఖతార్ వేదికగా ఒక్కటైన తెలంగాణ గల్ఫ్ సంఘాలు**

**కోరుట్ల, ప్రభాతవార్త**

గల్ఫ్ కార్మికులను మోసం చేస్తున్న పాలకులకు ఓటుతో సరైన బుద్ది చెబుతామని గల్ఫ్ జేఏసీ ఛైర్మెన్ గుగ్గిళ్ల రవిగౌడ్ అన్నారు. తెలంగాణ కార్మిక సంఘాల ప్రతినిధులతో ఖతార్ దేశంలో గురువారం రాత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల సమస్యలు, పరిష్కారాల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గల్ఫ్‌లో ఉన్న కార్మికులు, గల్ఫ్ నుండి వాపస్ వచ్చి గ్రామాల్లో సిద్ధపడ్డరన్నారు. గల్ఫ్ ప్రవాసుల కుటుంబ సభ్యులు ఒక రాజకీయ నిర్ణయం తీసుకోవాలన్నారు. గల్ఫ్ బాధిత కుటుంబాలు, గల్ఫ్ మృతుల కుటుంబ సభ్యులతో కామారెడ్డిలాంటి ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో భారీగా నామినేషన్లు వేయించా లన్నారు. సిరిసిల్లా, వేములవాడ, కోరుట్ల, జగిత్యాల, బాల్కొండ, నిర్మల్ లాంటి గల్ఫ్ ప్రభావిత అసెంబ్లీ నియోజకవర్గాల్లో గల్ఫ్ కార్మిక నాయకులు పోటీ చేయాలనే మరొక ప్రతిపాదన వచ్చిందన్నారు. కరీంనగర్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల్లో గల్ఫ్ కార్మిక కుటుంబాలతో భారీ బహిరంగ సభలు నిర్వహించాలని సమావేశంలో అభిప్రాయపడిందన్నారు. గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న తెలంగాణ బిడ్డలు వాట్సాప్, బోటియం, ఐఎంఏ, ఫెస్‌బుక్ మెసింజర్‌లాంటి యాప్స్ ద్వారా తమ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి గల్ఫ్ సంఘాల అభ్యర్థులకు ఓట్లు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సంఘాల సమితి అధ్యక్షుడు చెన్నవనేని తిరుపతియాదవ్, తెలంగాణ గల్ఫ్ సమితి అధ్యక్షుడుమధు, తెలంగాణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఖాజా నిజమొద్దీన్, ఖతార్ జాగృతి అధ్యక్షురాలు నందిని, బీఆర్ఎస్ ఖతార్ అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, దోహ తెలుగు సమితి అధ్యక్షుడు పంచిత ధర్మరాజ్‌యాదవ్, సుందరిగిరి శంకర్‌గౌడ్, తాళ్లపల్లి ఎల్లయ్య, గోలి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.




# కాంగ్రేస్ కు ఓటేస్తే మోసపోతారు

**ఆరు గ్యారెంటీలు సాధ్యం కానివి**

**బీఆర్ఎస్ తోనే ప్రతి వర్గానికి న్యాయం**

**బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో**

**జెడ్పీచైర్మన్ పుట్ట మధూకర్**

**రామగిరి-ప్రభాతవార్త**

కాంగ్రేస్ కు ఓటేస్తే మోసపోతారు,ఆరు గ్యారెంటీలు సాధ్యం కానివి,బీఆర్ఎస్ తోనే ప్రతి వర్గానికి న్యాయం అని జెడ్పీచైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు.పదేండ్ల పాలనలో అన్ని వర్గాలకు మేలు చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.శుక్రవారం రామగిరి మండలంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో పాల్గొని వారు మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ చెప్పే ఆరు గ్యారెంటీలను నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. 40 ఏండ్లు మంథని నుండి ప్రాతినిధ్యం వహించిన దుద్దిళ్ళ కుటుంబం ఈ ప్రాంత ప్రజలకు చేసిందేమిలేదని ఆరోపించారు.నేను కేవలం ఐదేండ్లలో అభివృద్ది చేసి చూపించానన్నారు.ఐనా ఇక్కడి ప్రజలు మాయమాటలు నమ్మి నన్ను దూరం చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నన్ను ఓడించినప్పటికి పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేశానన్నారు. ఈసారైనా ప్రలోభాలకు లొంగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.పేదల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్న బీఆర్ఎస్ ను ఆదరించాలని అన్నారు.తనను గెలిపిస్తే అందుబాటులో ఉండి ప్రజల సేవలో తరిస్తానని,సమస్యలను పరిష్కరిస్తానని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ మేనిఫెస్టోతో పాటు తన సొంత ఎన్నికల ప్రణాళికలోని ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తానని పేర్కొన్నారు.కాబట్టి ప్రజలు ఆలోచించి ఓటేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అద్యక్షుడు శంకేశి రవిందర్,జెడ్పీటీసి శారద,వైస్ ఎంపీపీ శ్రీదేవి,మార్కెట్ కమిటి ఛైర్మన్ దాసరి రాజలింగు మరియు సర్పంచులు,ఎంపీటీసీలు,గ్రామశాఖ అద్య క్షులు,యూత్ అద్యక్షులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండల కేంద్రంలో శుక్రవారం రోజున బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నేతలైన రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డిల దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ నిరసన తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రైతు బంధు, దళిత బంధు పథకాలను ఆపి వేయాలని భారత ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ పార్టీ లేఖ రాయడం పట్ల భారత రాష్ట్ర సమితి చిగురుమామిడి మండల శాఖ తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తుందని, రైతుల పట్ల, దళితుల పట్ల కాంగ్రెస్ పార్టీ అనుచిత వైఖరి బహిర్గతమైందని అన్నారు. సాగు సమయంలో రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం అందిస్తుండగా రైతుల నోటికాడి ముద్దను కాంగ్రెస్ పార్టీ నేతలు ఎత్తగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, రైసస జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ కరివేద మహేందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మంకు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు బెజ్జంకి లక్ష్మన్, ముప్పిడి వెంకటనర్సింహారెడ్డి, సన్నీల్ల వెంకటేష్, గ్రామశాఖ అధ్యక్షులు ఆకవరంమఠం శివప్రసాద్, నాయకులు పెసరి రాజేశం, కలువల రాజేశ్వర్‌రెడ్డి, బెజ్జంకి రాంబాబు, రామోజు కృష్ణమాచారి, ఎస్‌కే సిరాజ్, అందె పరశురాములు, నాగెల్లి రాజిరెడ్డి, మహంకాళి కొమురయ్య, అందె పోచయ్య, శ్యామకూర సంపత్‌రెడ్డి, బొట్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన వొడితల ప్రణవ్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన సిరిసేటి వెంకటమల్లు కుమారుడి వివాహం జమ్మికుంట పట్టణంలోని పివిఆర్ గార్డెన్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వొడితల ప్రణవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సందీప్, ముద్దమల్ల రవి, ఎండి. సలీం, వజ్జేపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త

## డీసీయం వ్యాన్ ఢీకొని యువకుని మృతి



**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని బాలాజీ స్కీట్ హౌజ్‌లో పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన బాబు (17)అనే యువకున్ని డీసీయం వ్యాన్ వెనుక నుండి ఢీకొనగా మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం బాబు అనే యువకుడు సైకిల్‌పై బిలాల్‌పుర ఏరియాలో వెళ్తుండగా, డీసీయం వ్యాన్ వెనుక నుండి ఢీకొని యువకుని తల భాగంపై నుండి వెళ్లగా, ఈ ప్రమాదంలో యువకుని తల పగిలిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తండ్రి దిల్‌దార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ వివరించారు.

## కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థిగా జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల, ప్రభాతవార్త**



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రెండవ విడుత అభ్యర్థుల జాబితాలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు తనయుడు జువ్వాడి నర్సింగరావు పేరును ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకొని స్వీట్లు పంపిణీ చేశారు. గత శాసన సభ ఎన్నికల్లో జువ్వాడి నర్సింగరావు రెండవ స్థానంలో నిలిచారు. మొదటి విడుత అభ్యర్థుల ప్రకటన నుండి ఇప్పటి వరకు టికెట్ కేటాయింపులో సందిగ్ధం నెలకొనగా రెండవ విడుత ప్రకటనతో తెరపడింది. టికెట్టు ఆశించి భంగపడ్డ కొమొరెడ్డి కరం, కల్వకుంట్ల సుజిత్‌రావు, కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నర్సింగరావుకు సపోర్ట్ చేస్తారో వేచి చూడాల్సి పరిస్థితి ఉంది.

## పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక సమావేశం



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. అనంతరం పలు వార్డుల్లో పర్యటించి డ్రైనేజీ క్లీనింగ్, పొదల తొలగింపు, దోమల నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, జవాన్‌లు మున్సిపల్ కార్మిక సిబ్బంది పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పాలనలో అంతా అవినీతి

**-రాష్ట్ర ప్రజలు మార్పు కోరుతున్నారు.**
**-రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయి**
**-ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అంతా అవినీతి జరిగిందని అందుకే రాష్ట్ర ప్రజలు మార్పు కోరుతున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.వివిధ గ్రామాలకు చెందిన సుమారు 300 మంది యువకులు,బిజెపి,బిఆర్ఎస్ కార్యకర్తలతో పాటు జాబితాపూర్ ఉపసర్పంచ్ కాంగ్రెస్‌లో చేరారు.జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్స్‌లో జగిత్యాల రూరల్ మండలం,జగిత్యాల అర్బన్ మండలానికి చెందిన వివిధ గ్రామాల యువకులు,బిజెపి,బిఆర్ఎస్ కార్యకర్తలు,జాబితాపూర్ ఉప సర్పంచ్ కుంట లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరగా,పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా కార్యకర్తలు తన వెన్నంటి ఉన్నారని,కార్యకర్తల రుణం తీర్చుకోలేనిదన్నారు.మెట్ట ప్రాంతం రైతులపై భారం పడకూడదని రైతులకు ఉచిత విద్యుత్ అందించడం తోపాటు విద్యుత్ బకాయిలు కూడా రద్దు చేసిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు.రైతులకు అండగా నిలిచేందుకు పరిశ్రమలకు విద్యుత్ కోత పెట్టి వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా చేశామని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కుంగడం వంటి లోపల్త నిర్మాణం చేపట్టిన వారిని చైనా వంటి దేశాల్లో ఉరి తీస్తారని అన్నారు.కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై న్యాయ విచారణ చేపడుతామని అన్నారు.

**కాళేశ్వరం కమీషన్ సొమ్ము కక్కిస్తాం..**

ఇది వరకు ఎప్పుడు ప్రజలు నీళ్ల తాగలేదా కెసిఆర్ వచ్చినంకనే ప్రజలు నీళ్ల తాగుతున్నారా అంతకుముందు శుద్ధి చేసిన నీళ్ల ప్రజలు తాగలేదా అని నిలదీశారు.భగీరథ నీళ్ల తాగెటోల్లను బిఆర్ఎస్ ఓట్లు అడుగాలని తాగనోల్లను కాంగ్రెస్ ఓటు అడుగుతుందని సిద్దమేనా అని సవాలు విసిరారు.తెలంగాణ ప్రజలపై కాళేశ్వరం ప్రాజెక్టు రూ.1 లక్ష 20 వేల కోట్లు మిషన్ భగీరథ 40 వేల కోట్లు మొత్తం రూ.1 లక్ష 60 వేల కోట్ల భారం ప్రజలపై మోపారు.రూ.60 వేల కోట్ల నుండి బడ్జెట్ 4 లక్షలు పెరిగిందని,పెరిగిన బడ్జెట్‌లో నిరుపేదలకు వాటా లేదా అని అన్నారు.పెన్షన్ పెంచాల్సిన అవసరం లేదా పెన్షన్ మీ జేబులో నుండి ఏమైనా ఇస్తున్నారా అని నిలదీశారు.కాంగ్రెస్‌కు ప్రజల సానుభూతి,ప్రజల ఆశీర్వాదం ఉందని,దశాబ్దకాలం కాంగ్రెస్ బిఆర్ఎస్ పాలనను పోల్చి ఓటు అడుగుదామని అన్నారు.తాగునీరు కోసం బావులు ఊరూరా తవ్వించినామని జగిత్యాల జిల్లాలో గ్రామ గ్రామాన రోడ్డు వేసినామని అన్నారు.బిఆర్ఎస్ పాలనలో కనీసం రోడ్డు మరమ్మత్తులు కూడా చేపట్టలేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆరు గ్యారంటీ పథకాలు వివరిస్తూ ప్రజలను ఓట్లు అడగాలని అన్నారు.కామారెడ్డిలో రేవంత్‌రెడ్డి పోటీ చేస్తే కెసిఆర్‌పై గెలుపు ఖాయమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.కెసిఆర్‌ను ఓడించే సత్తా ఉన్న నాయకుడు రేవంత్‌రెడ్డి అని అన్నారు.రేవంత్‌రెడ్డి బరిలోకి దిగితే ప్రతి ఓటరు ఒక కార్యకర్త అవుతారన్నారు.కెసిఆర్‌ను ఓడించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు.ప్రజా జీవితంలో సేవ చేయడమే లక్ష్యమన్నారు. నిరుపేదల హక్కుల సాధన కోసం చివరి అంకం వరకు అండగా నిలుస్తానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.నాలుగు దశాబ్దాల జీవితంలో ప్రజాభిమానం సంపాదించుకున్నానన్న తృప్తి మిగిలిందని అన్నారు.

# జగిత్యాల వార్త



## బిఆర్ఎస్ అభివృద్ధి పథకాలు

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం ఎల్ఎం కొప్పుల సోషల్ ఆర్గనైజేషన్ చైర్‌పర్సన్ కొప్పుల స్నేహలత శుక్రవారం కొత్తపేట,పడకల్ గ్రామాలను సందర్శించడం జరిగింది.ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు తను స్వయంగా ఎల్ఎంకె సోషల్ ఆర్గనైజేషన్ ద్వారా చేసిన పనులను గుర్తు చేస్తూ గ్రామ మహిళలను కలవడం జరిగింది.వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్,పడకల్ సర్పంచ్ కంది లావణ్య,విష్ణు జీరెడ్డి మహేంధర్‌రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు మ్యాకల అంజయ్య, మామిడిపెల్లి రామయ్య,చుంచు మల్లేశం,మ్యాకల రాజేశం,కుమ్మరి రాజేశం,రాయమల్లు,మహిళా ఆర్గనైజేషన్స్ పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## వెల్గటూర్ మండల అడ్వైసర్ కమిటీ సమావేశం

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కప్పారావుపేట గ్రామంలో ఉమ్మడి మండల అడ్వైసర్ కమిటీ సమావేశాన్ని అధ్యక్షులు దొరిశెట్టి వెంకటయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించడానికి ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త యుద్ధ సైనికుడిలా పనిచేయాలన్నారు.ఈ పదిఏళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రతి గ్రామంలోని ప్రతి గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడ్వైసర్ అధికార ప్రతినిధి సంకోజు తిరుమలచారి,గండ్ర సుధీర్‌రావు,గండ్ర నర్సింగరావు, కనపర్తి సుధాకర్‌రావు,కూనమల్ల లింగయ్య,వ్యాల్ల రాంరెడ్డి,ఏలేటి చంద్రరెడ్డి,పదిరా నారాయణరావు,అల్లం దేవక్క,జక్కుల రామయ్య,అశోక్, శ్రీరాముల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి కొప్పుల గెలుపే లక్ష్యంగా పని చేయాలి..**

వెల్గటూర్ మండలంలోని కిషన్‌రావుపేట గ్రామంలోని శ్రీనాగవల్లి లక్ష్మి నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు బిడారి తిరుపతి ఆధ్వర్యంలో మండల యూత్ కో ఆర్డినేటర్ల సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్,మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు అందరు అహర్నిశలు కష్టపడాలన్నారు.కుస మధుకర్,కొత్త హరీష్,బత్తిని భరత్,బానేష్,రామిళ్ల వినోద్,కోల చరణ్,అనిల్,వెంకటేష్,అశోక్,ఉపారపు సతీష్,అల్లం అనిల్,ధర్మాజీ సతీష్,అనిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడి చేయడం పిరికిపందల చర్య

**- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు.జి.వి రామకృష్ణా రావు**

తిమ్మాపూర్ ,ప్రభాత వార్త:



మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై గురువారం రాత్రి కాంగ్రెస్ గుండాలు దాడీ చేయడంపై బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు జి.వి.రామకృష్ణరావు విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం పికిపందల చర్య అన్నారు.రానున్న మానకొండూర్ నియోజకవర్గంలో రోజు రోజుకు రసమయి బాలకిషన్‌కు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక కాంగ్రెస్ గుండాలు దాడికి పాల్పడ్డారని ,నియోజకవర్గంలో ప్రజలు గమనిస్తున్నారని,అందరికి అనునిత్యంఅందుబాటులో ఉండే రసమయి బాలకిషన్ ను అత్యదిక మోజర్టీతో ముచ్చటగా మూడవ సారి గెలుస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ వాళ్ళు ఎన్ని అడ్డంకులు సృష్టించిన రసమయి గెలుపును ఎవరు అపలేరన్నారు.ఈదెబ్బకు కవ్వంపల్లి మూట సర్దకొని హైదరాబాద్ వెళ్ళాల్సిందే అని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల రమేష్,రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,ఆత్మకమిటీ చైర్మన్ పాశం అశోక్‌రెడ్డి,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమం కేసీఆర్‌తోనే

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



మండలంలోని నుస్తూలాపూర్ గ్రామానికి చెందిన 50 మంది మైనార్టీ యువకులు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రావుల రమేష్,మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాసరావుల ఆద్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదారంగా అహ్వానించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ మైనార్టీల అబివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం అన్నారు.మైనార్టీ నాయకులు మాట్లాడుతూ రసమయి గెలుపుకు కృషి చేస్తామన్నారు.

## ఏ ఫారం,బి ఫారం అంటే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఎన్నికల సమయంలో ఏ రాజకీయ పార్టీ అభ్యర్థులైనా ఎదురు చూసేది ఏ ఫారం,బి ఫారం లే.అయితే ఎ ఫారం,భీ ఫారంలు అంటే ఏమిటో జగిత్యాల పట్టణ న్యాయవాది హరి అశోక్‌కుమార్ ఇలా వివరించారు.ఏ పారం అంటే తమ పార్టీ అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేసి బి ఫారం అందించనున్నారో ఆ బీ పారం పార్టీ ఎవరినయితే ఎంపిక చేసి ఏ ఫారం అందిస్తుందో ఆయనకు మాత్రమే తమ పార్టీ అభ్యర్థిగా బి ఫారం అందించే అవకాశం ఉంటుంది.ఏ ఫారం అందుకున్న పార్టీ అభ్యర్థి ముందుగా తాను పొందిన ఏ ఫారాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పిస్తారు.బి ఫారం అంటే ఎన్నికల కమీషన్ గుర్తింపు పొందిన జాతీయ,ప్రాంతీయ రాజకీయ పార్టీలు ఎన్నికల్లో పోటీ చేయడానికి నిర్ణయించిన తమ అభ్యర్థులు వీరే అంటూ ఆ పార్టీ అధ్యక్షుడు లేదా ఆ పార్టీ ప్రతినిధి ఇచ్చేదే బీ ఫారం,నామినేషన్ వేసే సమయంలో సంబంధించిన నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి తమ పార్టీ ఇచ్చిన బీ ఫారం సమర్పిస్తేనే ఆ పార్టీకి సంబంధించిన ఎన్నికల గుర్తును ఆ బీఫారం సమర్పించిన అభ్యర్థికి ఎన్నికల గుర్తును కేటాయిస్తారు.

## పోలీస్ రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులు

మల్యాల, ప్రభాత వార్త:

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జగిత్యాల జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి భారీ స్పందన లభించింది. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని వీరుపాక్షి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన శిబిరంలో మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్, ఎస్ఐ తీగల అశోక్, కుమారస్వామిల ఆధ్వర్యంలో మండలానికి చెందిన పలువురు యువకులు రక్తదానం చేశారు. మండల ముదిరాజ్ యూత్ అధ్యక్షులు దొంతరవేణి శేఖర్ తో పాటు మరికొందరు యువకులు కూడా వీరి ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. జిల్లా ఎస్పి సన్‌ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రక్తదానం చేసిన యువకులను ఈ సందర్భంగా అభినందించారు.

## కోరుట్ల నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా పోటీచేయడం నా పూర్వజన్మ సుకృతం

### కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల అభివృద్ధే నా ధ్యేయం

### కోరుట్ల నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అర్వింద్ ధర్మపురి



మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :
కోరుట్ల నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాలని బిజెపి పార్టీ ఆదేశించిందని కోరుట్ల నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా పోటీచేయడం నా పూర్వజన్మ సుకృతం -కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల అభివృద్ధే నా ధ్యేయంగా కృషి చేస్తానని కోరుట్ల నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అర్వింద్ ధర్మపురి తెలిపారు. శుక్రవారం ఎంపి అర్వింద్ ధర్మపురి కోరుట్ల నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మొట్టమొదటి సారిగా నియోజకవర్గ పర్యటనలో భాగంగా మెట్‌పల్లికి వచ్చి ముందుగా మహాలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనను కలువడానికి వచ్చిన రైతులతో మాట్లాడారు. ఈ మేరకు అర్వింద్ ధర్మపురి మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం బిజెపి కంచుకోట అని కోరుట్ల నియోజకవర్గ ప్రజలు అన్ని వర్గాల ప్రజలు అండగా ఉంటారాని అన్ని విధాల సహకరిస్తారాని వారికి సేవ చేయాలనే దృక్పథంతోనే మీ ముందుకు వచ్చానని మీ పూర్తి సహకారంతో మెట్‌పల్లి, కోరుట్ల పట్టణాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. అలాగే నియోజకవర్గ రైతులకు ఏ ఇబ్బంది లేకుండా అన్ని విధాల వారికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, నాయకులు సురభి నవీన్‌కుమార్, జెఎన్ వెంకట్ సునీత, గుంటుక సదాశివ్, మర్రి పోచయ్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్‌లో చేరిన బిజెపి నాయకులు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :
మండలంలోని కొమటికొండాపూర్ గ్రామ బిజెపి నాయకులైన జిల్లా కిషన్, ఇట్టెడి చిన్నయ్యలు శుక్రవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌ల సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులైన ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు పత్తిరెడ్డి రాజరెడ్డి, రెబ్బాసి భరత్, రంజిత్, వినోద్, శీను, వేణు, తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు

### బిజెపి పార్టీ మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్



శంకరపట్నం, ప్రభాత వార్త:
స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నియోజకవర్గంలో పది సంవత్సరాలలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు నిర్వహించలేదని బిజెపి పార్టీ మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ అన్నారు. శుక్రవారం బిజెపి పార్టీ మండల అధ్యక్షుని ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. అనంతరం గద్దపాక గ్రామంలో విలేకరి సమావేశంలో మాట్లాడుతూ.... ఎమ్మెల్యే రసమయి అభివృద్ధి ఏం చేయలేదని, కానీ 10 సంవత్సరాలలో తన ఆస్తులను పెంచుకున్నాడే తప్ప నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ వృత్తిరీత్యా డాక్టర్ అయినా కరోనా సమయంలో మానకొండూరు నియోజకవర్గంలో పేద ప్రజలకు ఎలాంటి వైద్య సేవలను అందించలేదని ఈ సందర్భంగా ప్రశ్నించారు. 2009 వ సంవత్సరంలో పిఆర్‌పి అభ్యర్థిగా పోటి చేసి 2014 వరకు నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని, 2014 లో తెలుగుదేశం తరపున పోటి చేసి ఓడిపోయినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం రుణమాఫీ, దళితులకు మూడు ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, 57 సంవత్సరాలకే పెన్షన్, నిరుద్యోగ భృతి ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసిన బిఆర్‌ఎస్ పార్టీకి ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. గ్రామాలలో జరిగే మౌళిక సదుపాయాల కల్పన స్మశానవాటికలు రైతు వేదికలు, హరితహారం ఉపాధి హామీ పథకం గ్రామపంచాయతీలకు ఇచ్చే నిధులు కూడా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులు తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేసింది ఏమి లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో చల్లూరు నుండి కేశవపట్నం వరకు డబుల్ రోడ్డుకు స్థానిక ఎంపి బండి సంజయ్ కుమార్ నిధులు కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వాటా లేదని తెలిపారు. కరీంనగర్ నుండి వరంగల్ వరకు జరిగే హైవే పనులు కూడా కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతున్న పేర్కొన్నారు. ప్రజలంతా డబుల్ ఇంజన్ సర్కార్‌ను కోరుకుంటున్నారని, వచ్చే ఎన్నికల్లో తప్పక గెలుపు పొందుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యకక్షులు ఏనుగుల అనిల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట రెడ్డి, రంగు భాస్కరాచారి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు జంగా జైపాల్, మండల ఉపాధ్యక్షులు కాంతాల రాజిరెడ్డి, జానపట్ల రాజిరెడ్డి, పెసరి వీరార్జున్, మండల ప్రధాన కార్యదర్శి దాసరి నరేందర్, మండల శక్తి కేంద్రం ఇంచార్జీలు, 6 గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ రిజర్వేషన్ యుద్ధభేరి కరపత్రం ఆవిష్కరణ



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నవంబర్ 5న హైదరాబాద్ లో ఇంద్రపార్క్‌లో జరిగే యుద్ధభేరి మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు పెరిక నవీన్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత పార్లమెంట్ ఎన్నికల ముందు బిజెపి పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లోపెట్టిన విషయం మేము అధికారంలోకి వస్తే 100 రోజులలో ఏ,బి,సి,డి ఎస్‌సి వర్గీకరణ చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి మోసం చేసిన బిజెపి నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. అలాగే ఓదెల మండలంలోని ఉప్పరపల్లి గ్రామ నూతన కమిటిని ఏర్పాటు చేశారు. నూతన అధ్యక్షులుగా వడ్లూరి తిరుపతి మాదిగ, ఉపాధ్యక్షుడిగా గాజుల సురేందర్, ప్రధాన కార్యదర్శిగా పులిపాక సంపత్, కోశాధికారిగా పల్లె రవీందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రోహిత్, జాయింట్ సెక్రటరీగా గడ్డం కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రేగుల స్వామి, కోండ్ర నాగరాజు, పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జీ పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ నాయకుల ధర్నా-రాస్తారోకో

గంభీరావుపేట, ప్రభాతవార్త:
రైతు బంధు నిలిపివేయాలని పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో ధర్నా-రాస్తారోకో నిర్వహించారు. రేవంత్‌కు వ్యతీరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకని ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. రైతులను మోసగించే కాంగ్రెస్ పార్టీని నమ్మద్దన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఎర్రం అంజిరెడ్డి,



నాయకులు బాల్‌రెడ్డిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## లయన్స్‌క్లబ్ కంటి వైద్య శిబిరంను విజయవంతం చేయాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :
ఈనెల 31న మంగళవారం రోజున మండలంలోని మొగిలిపేట గ్రామంలో మల్లాపూర్ లయన్స్‌క్లబ్, రేకుర్తి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరంను నిర్వహిస్తున్నట్లు లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మెన్ శివ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ కంటి చూపు సమస్య ఉన్న వారు సంబంధిత రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్ పత్రాలతో సకాలంలో హాజరై వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుని తగిన మందులు వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ , రిజియన్ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, కార్యదర్శి తోట రాజరెడ్డి, సభ్యులు చిన్నారెడ్డి, తోకల రాజు, మహేష్, లింబన్న, రమేష్, శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :
మండలంలోని కొత్తదాంరాజ్‌పల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో 2008-09 సంవత్సరం 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 15సం.ల తర్వాత ఆత్మీయం సమ్మేళనంను వాల్గొండ గోదావరి సమీపంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి పూర్వ స్మృతులను గుర్తు చేసుకుంటూ సందడి చేశారు. పాఠశాలతో వారికున్న అనుబంధాన్ని, చిన్న నాటి చిలిపి చేష్టలు, తోటి విద్యార్థుల పట్ల వారి పట్ల వారికున్న అనుబంధాన్ని పంచుకున్నారు. 15సం.ల ఆత్మీయ సమ్మేళనంను జరుపుకోవడం చాలా అనందంగా ఉందని బావోద్వేగాలకు గురయ్యారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెస్ క్రీడలో రాణించిన కాకతీయ స్కూల్ విద్యార్థిని



ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :
ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కాకతీయ స్కూల్‌లో నాల్గవ తరగతి చదువుతున్న మారెడు చరణి కరీంనగర్ గాంధీ రోడ్‌లోని వైశ్య భవన్‌లో మొదటి సారి నిర్వహించిన ఆల్ ఇండియా ఓపెన్ చెస్ కాంపిటేషన్‌లో పాల్గొంది. ఈ సందర్భంగా అండర్ 9 చెస్ కాంపిటేషన్‌లో మారెడు చరణి పాల్గొని మూడో ర్యాంక్ సాధించింది. ఈ మేరకు చరణి చెస్ కాంపిటేషన్‌లో ప్రతిభ కనబరిచి అవార్డుతో పాటు ప్రశంస పత్రం అందుకోగా కాకతీయ విద్యాలయం కరస్పాండెంట్ రాపెల్లి సంజయ్, ఉపాధ్యాయులు చరణిని అభినందించారు.

# కెసిఆర్‌ను హ్యాట్రిక్ సిఎం చేద్దాం

- రామగుండంలో చందర్‌ను గెలిపిద్దాం
- గోదావరిఖని చౌరస్తా వద్ద ప్రజా అంకిత యాత్రలో ఎంపీ వెంకటేష్, ఎమ్మెల్సీ నారదాసు పిలుపు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడవ సారి కెసిఆర్‌ను చేసి హ్యాట్రిక్ కొట్టిద్దామని, అలాగే రామగుండం ఎమ్మెల్యేగా కోరుకంటి చందర్‌ను రెండవ సారి గెలిపిద్దామని పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేతకాని, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ పిలుపునిచ్చారు. గోదావరిఖని చౌరస్తాలో శుక్రవారం సాయంత్రం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 10, 28, 30, 40, 41 డివిజన్లలో జరిగిన ప్రజా అంకిత యాత్రలో వీరు పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని రకాలుగా పారిశ్రామికంగా, వ్యవసాయికంగా అభివృద్ధి పరిచిన కెసిఆర్‌ను ఈ సారి తప్పకుండా ప్రజలు గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. పేద రైతులందరికీ ఉచితంగా 24గంటల కరెంట్ ఇస్తూ రైతు బంధు పేరుతో సంవత్సరానికి పది వేల ఆర్థిక సహాయం చేస్తున్న ముఖ్యమంత్రిని రైతాంగం మరిచిపోలేదని వారు అన్నారు. అలాగే పిల్లలకు చదువులు, ఆడ పిల్లల పెండ్లిళ్లకు కల్యాణ లక్ష్మి కార్యక్రమం, వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్, వికలాంగులకు వికలాంగ పెన్షన్ అన్ని రకాలుగా ఆదరిస్తున్న సిఎంను ఈ సారి ప్రజలు తప్పక ఆదరించాలని వారు కోరారు. అలాగే సింగరేణి సంస్థను కూడా ప్రైవేట్ పరం కాకుండా ఆపి, అనేక నిరసన కార్యక్రమాలతో పోరాటాలు చేయించి, కేంద్ర ప్రభుత్వ కుట్రలను పటాపంచలు చేసిన కెసిఆర్ పట్ల కార్మికులు అమితమైన గౌరవంతో ఉన్నారని వారు తెలిపారు. కార్మికులకు దేశంలో ఏ బొగ్గు ఉత్పాదక సంస్థలో లేని విధంగా సింగరేణిలోనే ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తూ కార్మికులను మరింత అభివృద్ధి పథంలో తీసుకుపోతున్న కెసిఆర్‌ను ఏ కార్మికులు కూడా మరిచిపోలేరని వారు కొనియాడారు. అలాగే రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అనేక అభివృద్ధి పనులు చేసిన శాసన సభ్యుడు కోరుకంటి చందర్‌ను రెండవ సారి ప్రజలు ఆదరించి, గెలిపించాలని వారు కోరారు. చందర్ నాయకత్వంలో గోదావరిఖని పట్టణానికి మెడికల్ కాలేజీ, సబ్‌రిజిస్టర్ కార్యాలయం, ఐటి పార్కు లాంటి అనేక ఉపయోగకరమైన పరిశ్రమలు వచ్చాయని వారు తెలిపారు. చందర్‌కు మరో అవకాశం ఇస్తే మరిన్ని ప్రయోజనాలతో ఈ ప్రాంత ప్రజలను మరింత అభివృద్ధి దిశగా తీసుకుపోతారని తెలిపారు. రామగుండం అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మహిళా నాయకురాలు మూల విజయారెడ్డి, సీనియర్ నాయకుడు కౌశిక హరి, పలువురు కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు తదితరులున్నారు.

## సింగరేణి కార్మికుల బతుకులను ఆగం చేసింది కాంగ్రెస్ పార్టీ

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికుల బతుకులను ఆగం చేసింది కాంగ్రెస్ పార్టీ అని, తెలంగాణ వచ్చాక కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపింది సిఎం కెసిఆర్ అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం సింగరేణి ఆర్జీ 1 జిడికె 2ఎ ఇంక్లయిన్ వద్ద ప్రజా అంకిత యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను, కారుణ్య నియామకాల పేరుతో పునరుద్ధరించింది కార్మికుల వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది తెలంగాణ ప్రభుత్వమని అన్నారు. బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటేనే సింగరేణి గనులకు, కార్మికులకు మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. సింగరేణి సంస్థ మనుగడ సాగించాలంటే, కార్మిక హక్కులు సాధించబడాలంటే బిఆర్ఎస్‌ప్రభుత్వాన్ని మరోమారు అధికారంలోకి తీసుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ నాయకులు మిర్యాల రాజిరెడ్డి, మాదాసు రామ్మూర్తి, జాహిద్ పాషా, శేషగిరి, కార్పొరేటర్ ఇంజపురి పులేందర్, కో ఆప్షన్ సభ్యులు చెరుకు బుచ్చిరెడ్డి, నాయకులు మండ రమేష్, మల్లయ్య, పోలాడి శ్రీనివాస రావు, వడ్డెపల్లి శంకర్, వెంకటేష్, నారాయణదాసు మారుతి, చెలుకలపల్లి శ్రీనివాస్, తోకల రమేష్, దాసరి శ్రీనివాస్, నట్టు శ్రీనివాస్, కోడి రామకృష్ణ, బిక్కినేని నర్సింహ రావు, మల్లేశం తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలపై విస్తృత ప్రచారం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు పథకాలపై సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డు ప్రజలకు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ జరుగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి చింతకుంట విజయరమణా రావును గెలిపించాలని ప్రతీ ఒక్కరిని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు అవసరమైన సేవలు అందిస్తూ వస్తున్న విజ్ఞన్నను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, గాదాసు రవి, సిద్ధ తిరుపతి, రఫీ, చింతల రాజు, తిరుపతి, రాజలింగం, తదితరులున్నారు.

## నవంబర్ 2లోగా గొర్ల యూనిట్లు, లేదా నగదు మంజూరు చేయాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్

పెద్దపల్లి, ప్రభాతవార్త.




డిడి చెల్లించిన వారందరికీ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గొర్ల యూనిట్లు మంజూరు చేయాలని అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గొర్రె కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం గొర్రె కాపరుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నర్సయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది జులై 7న రాష్ట్ర ప్రభుత్వం రెండో విడతకు సంబంధించి గొర్రెల యూనిట్లు పంపిణీ చేయడానికి డిడిలు కట్టాలని ప్రకటన చేయగా, రాష్ట్రంలో సుమారుగా 1,20,000 మంది గొల్ల కురుమలు సెప్టెంబర్ నెల నాటికి డిడిలు చెల్లించారని స్పష్టం చేశారు. కేవలం 27వేల గొల్ల కురుమలకు మాత్రమే గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారని, మేము కట్టిన డిడిల సొమ్ము రూ.525 కోట్లు అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెల యూనిట్ల సొమ్ము రూ.461 కోట్లు మాత్రమేనని, మా డబ్బులతోనే మాకు ఇచ్చిన ఇంకా సుమారు 93వేల మంది లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లను ఇవ్వలేదని చెప్పారు. వెంటనే డిడిలు కట్టిన లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లు ఇవ్వాలని, లేని పక్షంలో డిడిలుచెల్లించిన వారి అకౌంట్లలోకి నగదు బదిలీ రూపంలో సొమ్ములను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. నవంబర్ 2లోగా గొర్రెల యూనిట్లు లేదా నగదు బదిలీ చేయని పక్షంలో పెద్దపల్లి జిల్లాలో లబ్ధిదారులందరితో కలిసి పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనను చేస్తామని హెచ్చరించారు. ఫీఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గొల్ల కురుమల, గొర్రెల కాపరుల ఆస్తులపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని అన్నారు. కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎలుక రాజు యాదవ్, నాయకులు వేల్పుల కుమార్ యాదవ్, బత్తిని లక్ష్మణ్ యాదవ్, జంగ మహేందర్ యాదవ్, జెల్ల సంపత్ యాదవ్, మారం వెంకట రమణ యాదవ్, సంఘం రంజిత్ యాదవ్ తదితరులున్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## అండాలమ్మకు ఓడి బియ్యం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



శ్రీ లక్ష్మి వేంకటేశ్వర ఆలయంలో స్వామి వారి బ్రహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. శుక్రవారం శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయంలో పద్మావతి అమ్మవారికి సిరిసిల్ల పద్మశాలి సంఘం నాయకులు ప్రతినిధులు, మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులు జిందం కళ చక్రపాణి, దంపతులు పట్టు వస్త్రాలు, ఓడి బియ్యం సమర్పించారు. ఉదయం 10గంటలకు స్వామి వారిని గజ వాహనంపై ఊరేగించారు. మధ్యాహ్నం 1గంట నుండి హనుమాన్ చాలిసా పారాయణం నిర్వహించారు. రాత్రి హోమము, అనంతరం పొన్న వాహనముపై స్వామి వారిని పుర వీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గూడురి ప్రవిణ్, గుజ్జె తార, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం మానుకోవాలి

పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి

వీణవంక, ప్రభాత వార్త:




రేపు జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణను ఓర్వలేకనే రైతుబంధు, దళిత బంధు పథకాలను నిలిపి వేయాలని కేంద్రానికి రాసిన లేఖలో నిర్దిష్టమైన తేదిని ప్రకటించామని, పంపిణీ కాదనలేదని దీనిపై బిఆర్ఎస్ నేతల అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో మండల పార్టీ సమావేశంలో పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల శ్యామ్ సుందర్ రెడ్డిలు కోరారు. అనంతరం వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ అధ్యక్షునిగా వీణవంక మండల కేంద్రానికి చెందిన మాదాసు సునీల్ ను నియమించారు. అనంతరం పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి తో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డితో పాటు పలువురు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిగొప్పుల వెంకట్, అనిల్ రెడ్డి, కాటె అజయ్ తో వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిపి డాక్టర్ జయలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపిటిసిలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని హనుమాన్ నగర్ పూర్వపు ఎంపిపి డాక్టర్ జయలక్ష్మిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి పూర్వపు ఎంపిటిసిలు శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వపు ఎంపిటిసిలు బొడ్డుపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్ బూతగడ్డ సంపత్, ఈర్ల సురేందర్, నక్క సంతోష్ తదితరులున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి జయలక్ష్మి 2006 నుంచి 11 వరకు అప్పటి రోజులు, ప్రజలకు చేసిన పనులపై మాట్లాడుకున్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాబోతుంది

**డబ్బులు పంచకుండా భారీ మెజార్జీతో విజయం సాధిస్తాం**

**- నేను నాన్ లోకల్ కాదు.. లోకల్**

**- బీఆర్ఎస్ నాయకులు నాకు టచ్‌లో ఉన్నారు**

**- ఎంపీ ధర్మపురి అరవింద్**





**కోరుట్ల, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ అబద్ధాలను సైతం అందంగా చెప్పే దుర్మార్గుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎంపీ, కోరుట్ల నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ అన్నారు. పట్టణంలోని పీబీ గార్డెన్స్‌లో భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయి సన్నాహక సమావేశం గురువారం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గానికి చాలా కారణాలు ఉన్నాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ కొడుకు కేటీఆర్ సిరిసిల్లాకు లోకల్ అయినప్పుడు తెలంగాణ రాష్ట్రంలో డి.శ్రీనివాస్ కొడుకు అరవింద్ సైతం లోకలేనన్నారు. మంత్రి కేటీఆర్ మత్తి దింపడానికి కోరుట్లకు వచ్చానన్నారు. నాలుగు రోజుల్లో ఎమె మ్మెల్యే చిట్టా మొత్తం బయట పెడుతానని, మీరు జీవితంలో ఎమె మ్మెల్యే కాలేరన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ఎంపీగా తనను అత్యధిక మెజార్టీతో గెలుపించారని, కోరుట్లలో తనకు 20వేలకు పైచిలుకు ఓట్ల మెజార్జీ సాధించానన్నారు. తాను కోరుట్లకు చెందిన రేగుల కాశీరాం-గంగవ్వ మనవన్నియని రేగుల, ధర్మపురి విజయలక్ష్మి- శ్రీనివాస్ కొడుకునన్నారు. నేను నాన్ లోకల్ కాదని, తన అమ్మమ్మ ఊరు, తనకు ప్రియమైన ఊరు కోరుట్లయని, కోరుట్ల వాసినేనన్నారు. ఇందూరి పార్లమెంట్‌లోని 7నియోజకవర్గాలు ఒక్కటేనని, ఈ శాసన సభ ఎన్నికల్లో ఈ 7నియోజకవర్గాల్లో బీజేపీ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారన్నారు. ఈ ఎన్నికల్లో డబ్బులు పంచకుండా భారీ మెజార్టీతో ఎమె మ్మెల్యేగా గెలుస్తున్నామన్నారు. నిజాయితీగా ఎమె మ్మెల్యేగా పనిచేస్తానని, అవినీతి రహిత పాలనను కోరుట్ల నుండే మొదలు పెడుతామన్నారు. ముఖ్యమంత్రి అధికారంలోకి రాగానే తెలంగాణను ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దుతామని అబద్ధాలు చెప్పారన్నారు. బీజేపీ కార్యకర్తలకు కోరుట్ల ఎమె మ్మెల్యే ఫోన్‌లు చేసి పార్టీలోకి రావాలని, పరస్పర సహకారం అందించుకుందామని చెబుతున్నారని ఫోన్‌లు వస్తున్నాయని, కానీ మీ బీఆర్ఎస్ నాయకులు తనకు టచ్‌లో ఉన్నారని, తమ బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తలు వేరే పార్టీలోకి వెళ్లరన్నారు. ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించి, కోరుట్ల ఎమె మ్మెల్యేను రోడ్డు మీదకు తీసుకువస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 3న కాషాయ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. లక్ష కోట్ల కాళేశ్వరం ప్రాజెక్ట్ పేర తెలంగాణను నట్టేట ముంచారని, మూడేళ్లకే ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్ కుంగిపోయిందన్నారు. ఎన్నికల్లో డబ్బులు ఖర్చు చేసే వ్యక్తులే గెలిచాకా ఖర్చు చేసిన డబ్బులు సంపాధించాలని చూస్తారని, తాము ఎన్నికల్లో డబ్బులు ఖర్చు చేయకుండా గెలిచి పారదర్శకమైన పాలన అందిస్తామన్నారు. కోరుట్ల నియోజకవర్గం నుండే మార్పు మొదలౌతుందని, కోరుట్ల నియోజకవర్గ గెలుపు తెలంగాణలో ఆదర్శవంతమైన మలుపుగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల బీజేపీ అభ్యర్థి బోగ శ్రావణి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్, జెఎన్.సునీతావెంకటే, డాక్టర్ రఘునందన్‌రావులతో పాటూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీలో పలువురి చేరిక ...:** భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివృద్ధిని, ఆకర్షితులై పీయం నరేంద్ర మోదీ దేశ ప్రజలకు చేస్తున ్న కార్యక్రమాలు చూసి పట్టణానికి చెందిన పలు పార్టీలకు చెందిన నాయకులు బీజేపీలో చేరారు. పట్టణానికి చెందిన బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ జక్కుల జమునజగదీశ్వర్‌తో పాటూ 50మంది, మోహన్‌రావుపేట్‌కు చెందిన సింగిల్ విండో వైస్ చైర్మెన్ బొలిశెట్టి రాజేందర్ తన అనుచరులు 40మంది, చౌలమద్ది కాంగ్రెస్ నాయకులు అల్లూరి రాజేశ్వర్ తన అనుచరులు 40మంది, మల్లాపూర్ మండలంలోని బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి అన అనుచరులు 70మంది, జోగిన్‌పల్లి ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డిలు బీజేపీలో చేరగా, వారి ఎంపీ ధర్మపురి అరవింద్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి

# తెలంగాణలో క్రీడలకు ఆదరణ

**- వేములవాడలో ఎస్‌జిఎఫ్ క్రీడలు ప్రారంభం - జిల్లా యువజన క్రీడల అధికారి రాందాస్**



**వేములవాడ, ప్రభాతవార్త:** తెలంగాణలోనే క్రీడలకు ఆదరణ ఉందని, ప్రభుత్వం క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందిస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన క్రీడల అధికారి రాముదాన్ అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. కరాటే ఈ రోజుల్లో బాలికలకు అత్యవసరమైందని, బాలికలు కరాటే నేర్చుకునేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు మూడు నెలలు ఉచిత కరాటే క్లాస్‌లను ప్రారంభించడం జరిగిందని అన్నారు. విద్యార్థినీలు ఆక్లాసులను సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో మరింత రాణించి, ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. ఈ పోటీల్లో వంద మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్, జిల్లా స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.మన్నన్, కోశాధికారి మంగళగిరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాచకొండ విజయ్, కూరగాయల శ్రీనివాస్, అవదూత రజనీ కాంత్, కుంగ్‌ఫూ గ్రాండ్ మాస్టర్ నేరెళ్ల శ్రీధర్, మాస్టర్లు లోలపు రాజు, గంగుల కావ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలు స్ఫూర్తివంతం

**- అదనపు ఎస్పి చంద్రయ్య**



**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:** పోలీస్ అమరవీరుల సంస్కరణలో భాగంగా ఫ్లాగ్ డే సందర్భంగా అన్ని పోలీస్ స్టేషన్స్ పరిధిలో విద్యార్థిని,విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అదనపు ఎస్పి చంద్రయ్య అన్నారు. శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పి విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో రిసెప్షన్ విధుల మరియు టెక్నాలజి అయిధల గురించి వివరించారు. వైర్లెస్ సెట్ వాటి వినియోగం పై విద్యార్థులకు వివరించారు. నిందుతుల అరెస్టు చేయడం కేసు పరిశోధన చేయడం తదితర అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ ఉపేందర్, అర్‌ఎస్‌ఐ శ్రవణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే గిరిజనుల అభివృద్ధి

**- తండాలను జిపిలుగా మార్చినాం**

**- పోడు భూములకు పట్టాలిచ్చి రైతు బంధు వర్తింపజేసినాం**

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే గిరిజనుల అభివృద్ధి చెందాయని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అన్నారు.జగిత్యాల నియోజకవర్గ గిరిజన ఆత్మీయ సమ్మేళనాన్ని జిల్లా కేంద్రంలోని బూసి లక్ష్మినారాయణ గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించారు.ఈ సమ్మేళనానికి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ,ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజేశంగౌడ్‌లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యతోనే వికాసం అనే సూక్తికి అనుగుణంగా గిరిజనులకు నాణ్యమైన విద్యనందించాలనే లక్ష్యంతో సిఎం కెసిఆర్ రాష్ట్రవ్యాప్తంగా గిరిజన గురుకులాలను స్థాపించారన్నారు.60 ఏండ్ల సమైఖ్య పాలనలో రాష్ట్రంలో ఎస్టీలకు 91 పాఠశాలలు మాత్రమే ఉండగా తెలంగాణ వచ్చిన తర్వాత సిఎం కెసిఆర్ 70 గిరిజన పాఠశాలలు ఏర్పాటు చేశారని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడుతూ గిరిజన తండాలకు తాగునీటి వసతి లేక గిరిజన మహిళలు కిలోమీటర్ల కొద్ది బిందెలతో నీళ్లు తెచ్చుకునే వారిని కానీ సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా గిరిజిన గ్రామాలు,తండాల్లో తాగునీటి కష్టాలు తప్పాయన్నారు.పోడు భూములు ఉన్న గ్రామాల్లో సర్పంచ్‌లు తీర్మాణాలు చేసి తనకు నివేదిస్తే రానున్న కాలంలో సమస్యను పరిష్కరిస్తామన్నారు. త్వరలోనే కెసిఆర్ గిరిజన బంధు ప్రవేశపెడుతారని అన్నారు.ఈ సమావేశంలో ఫైనాన్స్ కమీషన్ మాజీ చైర్మన్ రాజేశంగౌడ్, రాయికల్ ఎంపిపి లావణ్య, సంధ్యారాణిసురేంధర్‌నాయక్, జెడ్పిటిసి సభ్యురాలు జాదవ్ అశ్విని, సారంగాపూర్ జెడ్పిటిసి సభ్యుడు మనోహర్‌రెడ్డి, ఎంపిటిసిలు భూక్య లావణ్య,పెండెం కవిత,సర్పంచులు భూక్య యమునరవి, భూక్య అరుణ,బోడ స్వప్నసాగర్,ప్రభాకర్,చిక్రం మారుతి, విజయ్, బీర్షాష్,ఉప సర్పంచులు మాలోత్ గంగాధర్,ధరలవత్ ప్రభాకర్, ఎఎంసి డైరెక్టర్ సుభవత్ రాజన్న, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



మొదటి పేజీ తరువాయి...

ఈ మేరకు వైద్య సిబ్బందితో ఉప కేంద్రాల వారిగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ఆమలు తీరు వాటి పురోగతిపై సమీక్ష నిర్వహించారు. యువిఎన్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు వ్యాధి నిరోధక టీకాలకు సంబంధించిన వివరాలను నమోదు చేయాలని అబాకార్డ్స్‌లో రోజువారి టార్గెట్స్ పూర్తి చేసినట్లుగా సంబంధితా సూపర్‌వైజర్‌లుగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఎ.శ్రీనివాస్, డా.అంజిత్‌రెడ్డి, వైద్యాధికారి డా.హరీష్‌కుమార్, సిహెచ్‌ఒ విజయభాస్కర్, పి.ఉదయ్‌ప్రసాద్, రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీలోకి భారీ చేరికలు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల అర్బన్ మండల ధరూర్ దివంగత ఎంపిపి వనిత భర్త సీనియర్ న్యాయవాది మ్యాదరి అశోక్ జగిత్యాల నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా.భోగ శ్రావణి ఆధ్వర్యంలో నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ నుండి భారతీయ జనతా పార్టీలోకి చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణరావు,జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ చిలుకమర్రి మదన్మోహన్,అర్బన్ మండల అధ్యక్షులు రామ్‌రెడ్డి,సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్‌కుమార్,జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న,అర్బన్ మండల ఇంచార్జీ జున్ను రాజేంధర్,జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దెల గంగరాజాం,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోపాయికారి ఒప్పందలతో మూడు పార్టీల రాజకీయాలు

**- ఎఐఎఫ్‌బి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోజిరెడ్డి**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ మూడు పార్టీలు ఒక అండర్ స్టాండింగ్‌కు వచ్చి ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధం అవుతున్నాయని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ(ఎఐఎఫ్‌బి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్నికల సమయంలో వివిధ పార్టీలు అనుసరిస్తున్న వైఖరిపై శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో విడుదల చేశారు. పార్టీలు ఏ విధమైన దోరణిలో ముందుకు సాగుతున్నాయి అనే విషయం కరీంనగర్ అభ్యర్థి ఎంపికతో స్పష్టం అవుతోందన్నారు. పైకి మాతం ఆరోపణలు చేసుకుంటూ లోపాయికారి ఒప్పందంతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కరీంనగర్ ప్రజలను మరోసారి మోసగించేందుకు హిడెన్ ఏజెండా ఏర్పాటు చేసుకున్న మూడు జాతీయ పార్టీల నాయకులు అభ్యర్థుల ఎంపిక అప్పటి నుండే వారు స్కెచ్ వేస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు కూడా ఈ విషయంలో తమవంతు సాయం అందిస్తున్నారాన్న అనుమానాలు కూడా కరీంనగర్ ప్రజలకు నెలకొన్నాయని తెలిపారు. బలమైన అభ్యర్థులను నిలబెట్టకూడదన్న హిడెన్ ఏజెండాతో పావులు కదుపుతున్నారన్న ప్రచారం ఊపందుకుందంటే ఆయా పార్టీల నాయకులు అంతర్గత ఒప్పందాలు ఏంటో అర్థం చేసుకోవచ్చున్నారు. ఇలా కరీంనగర్ ప్రజలను మోసం చేసేందుక ప్రధాన పార్టీల ముఖ్య నాయకులు హిడెన్ ఏజెండాతో పావులు కదుపుతున్నారాని అన్నారు. బీజేపీ లిస్ట్ ప్రకటించినప్పటికీ మరో పార్టీ అభ్యర్థిని జాయిన్ చేసుకునేందుకు, స్థానిక నాయకులు ప్రయత్నాలు చేసినప్పటికీ, ఆ నాయకుడు బీజేపీ స్థానిక నాయకులు ఇచ్చిన ఆఫర్ కాదని వేరే పార్టీ వైపు వెల్లడంతో మరో నాయకురాలిని ఇక్కడి నుండి పోటీ చేయించాలని ప్రయత్నిస్తున్నారంటే కమలం పార్టీ ఏ స్థాయిలో వారితో కుమ్మక్కైందో కరీంనగర్ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. పైపైన కొట్లడుతున్నట్టుగా నటిస్తూ, కరీంనగర్ ప్రజల దృష్టి మరల్చి వారి లక్ష్యానికి అనుగుణంగా ఉండే వారే గెలావాలని స్కెచ్ వేసుకుని ముందుకు సాగుతున్నారని ధ్వజమెత్తారు. అదే తరహాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విషయంలో కూడా ఇలాంటి వ్యూహాలకే పదును పెడుతున్నట్టుగా తన దృష్టికి వచ్చిందన్నారు. ప్రత్యర్థి బలహీనంగా ఉంటే తాము అనుకున్న అభ్యర్థిని తిరిగి అసెంబ్లీలోకి అడుగు పెట్టించవచ్చున్న అంచనాలతో వ్యూహాలు వేస్తున్నారని తెలిపారు. కరీంనగర్ ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రధాన పార్టీల నాయకుల కుట్రలను తిప్పి కొట్టాలని అభ్యర్థించారు. తమకు తామే బలహీనులులగా మారిపోయేందుకు కూడా కరీంనగర్ ప్రధాన పార్టీలకు చెందిన కొంతమంది నాయకులు ఎత్తులు వేస్తున్నారంటే వారే స్థాయికి దిగజారిపోయారో ఓటర్లు గమనించాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం, కరీంనగర్ అభ్యున్నతి కోసం పాటు పడే విధానానికి స్వస్తి పలికేందుకే ఇలాంటి కుట్రలకు తెరలేపారని అర్థమవుతోందన్నారు. కరీంనగర్ ప్రజలు ప్రధాన పార్టీల అభ్యర్థులను ఓడించి వారి కుట్రలను తిప్పికొట్టాలని విజ్ఞప్తి చేశారు. సింహం గుర్తుపై ఓటు వేసి, భారత దేశ విముక్తి కోసం ఆజాద్ హింద్ ఫౌజ్ నిర్మించిన నేతాజీ ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని ప్రజలు అక్కునప చేర్చుకోవాలని కరీంనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి జోజిరెడ్డి కోరారు.




# కరీంనగర్ వార్త

## ఆల్ ఇండియా ఫిడే చెస్ పోటీలలో ఆర్విన్‌ట్రీ విద్యార్థి ప్రతిభ




**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** విశ్వనాథ్ చెస్ అకాడమీ కరీంనగర్ వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన ఆల్ ఇండియా ఓపెన్ ఫిడే ఏటింగ్ చెస్ పోటీలలో స్థానిక ఆర్విన్‌ట్రీ పాఠశాల విద్యార్థి ప్రతిభ కనబరిచారు. అండర్ 13 విభాగంలో పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి అశ్మిత్ సింగ్ మూడవ బహుమతిని గెలు పొందాడని పాఠశాల చైర్మన్ బి.రమణరావు తెలిపారు. విద్యార్థికి చెస్ కప్‌ను రమణరావు విద్యార్థికి అందించి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రమణరావు మాట్లాడుతూ.. విద్యార్థులలో ఉన్నటువంటి సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు మరియు పోటీతత్వాన్ని పెంపొందించడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. తమ విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా రాణిస్తున్నారని, ఇందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు.

# 35 రోజుల్లో తెలంగాణ తలరాతను కలిసి కట్టుగా మార్చుకుందాం

**- కుటుంబ పాలనకు చరమగీతం పాడబోతున్న సమయం ఆసన్నమైంది**

**- చిగురుమామిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం**






**చిగురుమామిడి, ప్రభాతవార్త :** మరో 35 రోజుల్లో తెలంగాణ రాష్ట్ర తల రాతను మార్చబోతున్నామని, కుటుంబ పాలనకు చరమ గీతం పాడే సమయం ఆసన్నమైందని, పది సంవత్సరాల పరిపాలనలో కొన్ని జిల్లాల్లో మాత్రమే అభివృద్ధి సాధ్యం అయిందని, కొన్ని జిల్లాల మీద ప్రత్యేక సవతి ప్రేమ చూపించారని, అలా విభజించి పరిపాలించిన పార్టీలను ప్రజలు త్వరలో బొంద పెడతారని మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, ఏఐసిసి కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జీ క్రిస్టోఫర్ తిలక్‌లు అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో శుక్రవారం రోజున జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, బూతు స్థాయి ఇంచార్జీలు, గ్రామశాఖ అధ్యక్షుల సమావేశంలో వీరు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల గురించి, పార్టీ గెలుపు గురించి ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేశారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని, కేసీఆర్ ప్రభుత్వం చేసిన అరాచకాలకు చరమ గీతం పాడాలని, బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో ప్రజలను మభ్య పెట్టడానికే సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్నారని, కేసీఆర్, నరేంద్ర మోడీ ఇద్దరు కలిసి ప్రజలను పథకాల పేరుతో ఊరిస్తున్నారని, రోడ్లు, ప్రాజెక్టులు, సాగునీరు పేరుతో దోచుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో నక్సలిజం తగ్గిందని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సంక్షేమ పథకాలు అమలు చేశారని, కేసీఆర్ ప్రభుత్వం హయాంలో కేటీఆర్, హరీష్‌రావ్, కవిత కుటుంబాలకు మాత్రమే అభివృద్ధి జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిచే అధిక సీట్లలో హుస్నాబాద్ నియోజకవర్గం భారీ మెజారిటీతో గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేసీఆర్ సెంటిమెంట్ అయిన హుస్నాబాద్ నుండే కాంగ్రెస్ పార్టీ మొదటి గెలుపు చూడబోతున్నామని అన్నారు. బూతు స్థాయిలో ఒక్కొక్క టీమ్‌గా ఏర్పడి చిగురుమామిడి మండలంలోని అన్ని గ్రామాల బూతులలో ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటికి వివరించాలని అన్నారు. ఒకే వేధిక మీద కలుసుకున్న మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీన్‌రెడ్డిలను చూసి పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ గోపీనాథ్ పలనీ అప్పన్, పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవిందర్, డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీన్‌కుమార్, నాయకులు ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఎస్ఎల్‌గౌడ్, బస్వరాజ్ శంకర్, ఓరుగంటి భారతి, పోలు స్వప్న, రెడ్డి యాదగిరి, ఎండీ షాబొద్దిన్, కాంతాల మహిపాల్‌రెడ్డి, పూదరి వేణుగోపాల్, బోయిని నరేష్, గట్టు ప్రశాంత్, వంగ కనుకయ్య, బోయిని వేణు తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి

**- ఊటూర్ సొసైటీ సీఈవో రవీందర్**

**మానకొండూర్, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో వరిధాన్యం విక్రయించి రైతులు మద్దతు పొందాలని ఊటూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో మిట్టపల్లి రవీందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెల్ది, లక్ష్మీపూర్, రంగపేట గ్రామాల్లో ఊటూర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సీఈవో రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులకు ధాన్యం విక్రయించి రైతులు మోసపోవద్దని తెలిపారు. ప్రభుత్వం మద్ధతు ధర ఏ గ్రేడ్ ఒక క్వింటాల్ రూ.2203, బి గ్రేడ్ ఒక క్వింటాల్ రూ.2183 అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సీఈవో స్వామిరెడ్డి రైతులు పాల్గొన్నారు.



## పేదకుటుంబానికి అండగా నిలిచిన విద్యుత్ ఉద్యోగులు

**- ఆర్థిక సహాయంగా రూ.10వేలు అందజేత**



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ గ్రామానికి చెందిన తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకుడు కొండ్ర సంపత్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కరీంనగర్ జిల్లా విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకుడు శుక్రవారం కొండ్ర సంపత్‌ను పరామర్శించి, వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సహాయంగా అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. సంపత్ కుటుంబానికి అండగా నిలిచిన విద్యుత్ శాఖ ఉద్యోగులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కర్రోళ్ల సత్యం, టౌన్ డివిజన్ అధ్యక్షుడు ఆరెపల్లి శ్యామ్, రూరల్ డివిజన్ అధ్యక్షుడు ఇల్లందుల రామ్‌రత్నం, సురేందర్‌రాజు, జంగం అజయ్, రాజయ్య పాల్గొన్నారు.

# 30 రోజులు కష్టపడండి.. 5 ఏండ్లు నియోజకవర్గ ప్రజల సేవ చేస్తా

**- మాట తప్పను.. మడమ తిప్పను..**

**- యువతకు విప్, బిఆర్ఎస్ అభ్యర్థి భరోసా..**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



ఇది ప్రజాస్వామ్యం.. ప్రజలకు సేవ చేయడమే నాకు తెలుసు.. నేను నాయకుడిని కాను.. ప్రజలకు సేవకుడిని, కార్యకర్తలకు.. అండగా నిలుస్తా.. అవసరమొస్తే ప్రాణం ఇస్తా.. అంటూ హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి జమ్మికుంటలో జరిగిన యువ ఆత్మీయ సమ్మేళనంలో వాడిగా.. వేడిగా మాట్లాడారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న మైదానంలోని భవనంలో మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని అట్టహసంగా ప్రారంభించారు. అంతకుముందు నియోజకవర్గంలోని హుజురాబాద్, కమలాపూర్, వీణవంక, జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల నుండి పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, యువకులు వందలాది సైకిల్ మోటర్లపై తరలివచ్చారు. బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డిని, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డిని పార్టీ శ్రేణులు బాజాబజంత్రిల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. మొదట మండల పార్టీ కార్యాలయాన్ని వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య, శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, 5మండలాల పార్టీ అధ్యక్షులు ముఖ్య అతిథులుగా హజరైయ్యారు. ఆశేశంగా తరలివచ్చిన యువ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో హుజురాబాద్ ప్రజలు నన్ను ఆధారించారు. హుజురాబాద్, హుస్నాబాద్ నియోజకవర్గాల అభ్యర్థుల విజయోత్సవ సభల్లాగా తనకు అనిపిస్తున్నదని కౌశిక్‌రెడ్డి హర్షం వ్యక్తం చేసారు. హుజురాబాద్ గడ్డ చైతన్యవంతమైన గడ్డ అని, విధ్యార్థులు, యువత తలుచుకుంటే.. ఈ నియోజకవర్గంలో గెలుపు సునాయాసం అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా భారాస అభ్యర్థులు గెలవడం ఖాయమన్నారు. హుజురాబాద్ పివి జిల్లాగా కావాలన్నదే.. నా ఆశయం అని, అన్ని సౌకర్యాలు కలిగి ఉన్న హుజురాబాద్‌ను సంవత్సర కాలంలో తీర్చిదిద్దుతానని కౌశిక్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఏడు సార్లు కడుపులో పెట్టుకుని అందలం ఎక్కించిన ప్రజలను కాలదన్ని నమ్మకం తక్కువై కొందరు పక్క చూపులు చూస్తున్నారని అన్నారు. రెండేండ్లుగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నా వెనుక పడింది. అయిన నేను వారిని పరిగణలోనికి తీసుకోలేదు. పార్టీకి కార్యకర్తలే ప్రాణవాయువు లాంటివారు. వారి స్వచ్ఛందంగా నా గెలుపును కోరుకుని 30రోజులు పనిచేస్తే వారికి 5సంవత్సరాలు సేవ చేసుకునే బాధ్యత నాకు లభిస్తుందని కౌశిక్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత 10సంవత్సరాలుగా అందిస్తున్న సంక్షేమ పథకాలను ఒక్కసారి నెమరువేసుకోవాలి. వాటిని కొనసాగించడానికి మీ బిడ్డగా నన్ను ఒక్కసారి ఆశీర్వదించండి. అక్కడ కేసిఆర్ ముఖ్యమంత్రి, ఇక్కడ ఎమ్మెల్యేగా మీ వాకిట్లో మీ బిడ్డకు అవకాశం ఇవ్వండి అంటూ... చేతులెత్తి పేరుపేరున కౌశిక్‌రెడ్డి అభివాదం చేసారు. మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ గడ్డ.. కేసిఆర్ అడ్డ.. బిఆర్ఎస్‌ను గెలిపించుకుంటేనే అన్ని వర్గాల ప్రజలకు సమూచితం న్యాయం జరుగుతందని, నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, పివిజిల్లా ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని, కౌశిక్‌రెడ్డిని ఆశీర్వదించండి. మీ సేవకునిగా బాధ్యతలు అప్పగించండి అంటూ ఆశేశంగా తరలివచ్చిన పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు అభివాదం చేసారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు అభ్యర్థి కౌశిక్‌రెడ్డిని, నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి ఇనుగాల పెద్దిరెడ్డిలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ పార్టీ శ్రేణులు మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, తక్కల్లపల్లి సత్యనారయణరావు, వర్దినేని రవీందర్‌రావు, మాడ సాధవరెడ్డి, పింగిలి రమేష్, దేశిని కోటి, టంగుటూరి రాజ్‌కుమార్, దిలీప్, నాయినేని తిరుపతిరావు, నవీన్, పొనగంటి మల్లయ్య, సింగిల్‌విండో చైర్మన్ పొనగంటి సంపత్, పొల్సాని మనోహర్‌రావు, పొల్సాని సత్యనారయణరావు, ప్రభాకర్‌రావు, జెడ్పిటిసి శ్రీరాం శ్యాం, జవ్వాజి కుమారస్వామి పలుమండలాల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలతో పాటు ఐదు వేల మంది యువకులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త కథానాయకుడు కావాలి

**మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

గ్రామాలలో, పట్టణాలలో ఉండే ప్రతి కార్యకర్త కథనాయకుడు కావాలని మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి యువతకు పిలుపునిచ్చారు. జమ్మికుంటలో ఏర్పాటు చేసిన యువత ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ యువత తలుచుకుంటే సాధ్యం కానిది ఏది ఉండదని అన్నారు. హుజురాబాద్, హుస్నాబాద్ నియోజకవర్గాల గెలుపు బాధ్యత సిఎం కేసీఆర్ నా భూజస్కందాలపై పెట్టారని, ఆ అభ్యర్థులను గెలిపించే బాధ్యత నాపై ఉందన్నారు. నేను విద్యార్థిగా ఉన్న సమయంలో 1969 లో తెలంగాణ ఉద్యమ సమయంలో తెలవని వారిని విద్యార్థులు, యువత గెలిపించాలని తెలిపారు. హుజురాబాద్ ప్రజలు చాలా చైతన్యం కలిగిన వారని నేను ఎవరో తెలియని సమయంలో ఎన్టీఆర్ ముఖం చూసి రెండు సార్లు నన్ను హుజురాబాద్ ప్రజలు గెలిపించారని వారి రుణం కొంత మేరకు తీర్చుకున్నానని, ఇంకా తీర్చుకోవాలని తెలిపారు. నేను ఈ రెండు నియోజకవర్గాల్లో తిరుగుతుంటే ఎన్నికల సమావేశాల లాగా లేవని విజయోత్సవ సభలు లాగా ఉన్నాయని అన్నారు. గ్రామ గ్రామాన ప్రజలు టిఆర్ఎస్ పార్టీకే ఓట్లు వేస్తామని తీర్మానాలు చేసుకుంటున్నారని తెలిపారు. ప్రజలు మంచి చేస్తే ప్రేమిస్తారని చెడు చేస్తే పాతాళంలోకి తొక్కేస్తారని తెలిపారు. గెలుపు తధ్యమని మెజార్టీ కోసం కృషి చేయాలని, కేటిఆర్ కన్నా ఎక్కువ మెజార్టీ తీసుకురావాలని కార్యకర్తలను కోరారు.



పేదవాడి కష్టం విలువ తెలిసిన నాయకుడు కావాలని మన టీమ్ లో ఉండి ఓడిపోవాలని అనుకునేవాడు దుర్మార్గుడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, కేడిసిసి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, బిఆర్ఎస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్, మాజీ రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్లు, యూత్ నాయకులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, విద్యార్థి నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడాన్ని ఖండించిన కాంగ్రెస్ నాయకులు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. జమ్మికుంట పట్టణంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ వావిలాల గ్రామంలో గురువారం జమ్మికుంట తెరాస జడ్పిటిసి శ్రీరామ్ శ్యాం, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పింగిళి రమేష్, ఇతర బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ, ఎంపి ఉత్తమ్ కుమార్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సిఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క, ఇతర నాయకులు, ఎలక్షన్ కమిషన్ రైతుబంధు, రైతులకు సంబంధించిన రుణాలు వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్స్, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు నవంబర్ 2 లోపు ఇవ్వాలని ఎలక్షన్ కమీషన్ ఇవ్వడం జరిగిందని అన్నారు. దాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు వక్రీకరిస్తూ ప్రజలకు తప్పుడుగా సంకేతాలు ఇస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట టౌన్ ప్రెసిడెంట్ కసుబోజుల వెంకన్న, జమ్మికుంట టౌన్ మండల ఎస్‌సి సెల్ ప్రెసిడెంట్లు రాచపల్లి రమేష్, గొట్టె ప్రభుదాస్, మండల ఎన్ఎస్‌యుఐ ప్రెసిడెంట్ వాసాల సుధీర్, మడిపల్లి అశోక్, పోతుల శ్రీనివాస్, కొత్తూరి సాగర్, చిన్నింటి నాగేందర్, లింగంపల్లి లింగరావు, రాచపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## ఐకెపి సెంటర్ ను ప్రారంభించిన డిపిఎం ప్రకాష్

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం డిపిఎం ప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2003 - 2004 వరి కోత సీజన్ కి కమలాపూర్ మండలంలో కమలాపూర్, శనిగరం, మాదన్నపేట, గూనిపర్తి, ఉప్పల్, మర్రిపల్లి గూడెం, గుండెడు గ్రామాలలో మొత్తం ఏడు వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. రైతులకు గతంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వాటిని దృష్టిలో పెట్టుకుని రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో లక్ష్మారెడ్డి, ఏఈవో సరిత, కమలాపూర్ మార్కెట్ యార్డ్ సెక్రటరీ రాజా, సిసి మౌనిక, ఒస్కుల శ్రీకాంత్, ధైర్యలక్ష్మి, గ్రామైక్య సంఘం కమిటి సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యువకుల ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే అభ్యర్థి

**వీణవంక, ప్రభాత వార్త:**



జమ్మికుంట పట్టణంలో ఎమ్మెల్సీ, విప్, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జరుపతలపెట్టిన బిఆర్ఎస్ యువ సమ్మేళనానికి వీణవంక మండలంలోని 26 గ్రామాల నుండి తరలివచ్చిన 1000 మంది మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ యువత శ్రేణులు ద్విచక్ర వాహనాల ద్వారా తరలిరాగా ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి గులాబీ జెండాను ఊపి ర్యాలీ ని ప్రారంభించి ర్యాలీలో బయలుదేరి జమ్మికుంట వెళ్ళారు. ఆయన వెంట ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డితో పాటు వివిధ గ్రామాల బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రూ. లక్ష నగదు పట్టివేత

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని నందీ చౌరస్తా వద్ద ఒక వ్యక్తి ద్విచక్రవాహనంపై రూ. లక్ష నగదు తీసుకువెళ్తుండగా పట్టుకున్నట్లు కోరుట్ల ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. ఆ వ్యక్తి రూ. లక్ష నగదుకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఎన్నికల నిఘా బృందానికి అప్పగించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిఘా బృందం సభ్యులు ప్రవీణ్, ఏఎస్సై రాజేందర్, కానిస్టేబుల్స్ ఉన్నారు.

# రాష్ట్రంలో భారాసా ప్రభుత్వం వస్తుంది

**- 50 సీట్లు వచ్చిన ఎంఐఎం, బిజెపి మద్ధతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది**
**- రాజకీయ విశ్లేషకులు, మాజీ ఎమ్మెల్యే గోనే ప్రకాష్ రావు వెల్లడి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి (భారాసా) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గోనే ప్రకాష్ రావు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో త్వరలో జరుగబోయే ఎన్నికలపై ఆయన విశ్లేషణ జరిపి, గోదావరిఖని విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో హాంగ్ ఏర్పడుతుందన్న అభిప్రాయం ఇప్పుడిప్పుడే బిఆర్ఎస్ 119 సీట్లలో యాభై అసెంబ్లీ సీట్లు గెలుచుకున్న ఎంఐఎం ఏడు, ఎనిమిది సీట్లు, భాజాపా 8 నుంచి 10 సీట్లు సాధిస్తుందని, ఈ రెండు పార్టీలు బయటి నుంచి మద్ధతు తీసుకొని బిఆర్ఎస్ తప్పక రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు. జాతీయ స్థాయిలో కెసిఆర్, ఎన్‌డిఎ నరేంద్ర మోడీ ప్రభుత్వానికి అన్ని సందర్భాలలో తప్పక మద్ధతు ఇస్తున్నారని, అనేక కీలక సమయాలలో కూడా కెసిఆర్ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ పార్లమెంట్‌లో బేషరతుగా మద్ధతు ఇచ్చిన ఉధంతాలు ఉన్నాయని గోనేష్ ప్రకాష్ రావు తెలిపారు. అందుకోసం రానున్న అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ తప్పకుండా బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన విశ్లేషణలో వెల్లడించారు. అందుకోసం రానున్న ఎన్నికలలో రామగుండం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కే ఓటు వేయాలని ఆయన ఓటర్లను కోరారు.



**రెస్ట్ తీసుకో సత్తన్న... గోనె సలహా...**

రామగుండం మాజీ ఎమ్మెల్యే సొమారపు సత్యనారాయణ ఇక ఎన్నికలకు పోవద్దని గోనే ప్రకాష్ రావు సలహా ఇచ్చారు. రామగుండం మాజీ ఎమ్మెల్యే సొమారపు సత్యనారాయణ తనకు మంచి మిత్రుడని, అందుకే ఆయనకు ఈ సలహా ఇస్తున్నట్లు గోనే తెలిపారు. రాజకీయాలలో మారుతున్న పరిణామాలను అనుసరించి, అప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుంటారని సొమారపు సత్యనారాయణను తనదైన శైలిలో విమర్శించారు.

# కూరగాయల మార్కెట్‌ను సుందరంగా, సౌకర్యవంతంగా ఆధునీకరిస్తా

**- ఒక్క అవకాశం ఇవ్వండి... అభివృద్ది చేసి చూపిస్తా**
**- రామగుండం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



పట్టణంలోని మున్సిపల్ కూరగాయల మార్కెట్‌లో అన్ని సౌకర్యాలతో సుందరంగా, సౌకర్యవంతంగా ఆధునీకరిస్తానని రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. కొత్తకూరగాయల మార్కెట్‌లో శుక్రవారం ఉదయం రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పర్యటించారు. ముందుగా మార్కెట్‌లోని గణపతి మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వ్యాపారస్తులను కలిసి రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యేగా చేతికి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. రాజ్‌ఠాకూర్‌ను పలువురు వ్యాపారస్తులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇవ్వండి... కూరగాయల మార్కెట్‌ను సుందరీకరణ చేయడమే నా మొదటి పని అన్నారు. వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ మార్కెట్‌ను కాంగ్రెస్ పార్టీ హయాంలో నిర్మించామని తెలిపారు. కానీ కెసిఆర్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మార్కెట్‌లో మౌళిక వసతులు లేక వ్యాపారస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. స్థానిక శాసన సభ్యుడు అభివృద్ధిని గాలికి వదిలేశాడని ఆరోపించారు. నాకు పూర్తి విశ్వాసం ఉంది మీరు ఒక అవకాశం ఇస్తారని, నేను గెలిచిన వెంటనే ప్రత్యేకంగా మార్కెట్‌కు సంబంధించిన కార్యక్రమాన్ని మొదలు పెట్టి నెల రోజుల్లో కూడా దీనికి ఒక ప్రత్యేకమైన బడ్జెట్ తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ నాయకులు ఒకటైన పర్వాలేదు మేమంతా మీ వెంట ఉన్నామని ధైర్యాన్ని ఇస్తున్నారని, అదే మీ అందరి ధైర్యం తోటి ముందుకు పోతున్న ఒక్కసారి ఆశీర్వదించాలని, ఒక్క అవకాశం కల్పించాల్సిందిగా కోరారు. ఈ అభివృద్ధి చేయడం మీ ఇబ్బందులు తీర్చడం నా బాధ్యతని అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులున్నారు.

# అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పోలీసు కళాబృందం ప్రదర్శన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ ఆదేశాల మేరకు కమీషనరేట్ పోలీసు కళా బృందం సభ్యులు గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధి యైటింక్లయిన్‌కాలనీలోని షిర్కే బస్టాండ్ వద్ద శుక్రవారం పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పాటలు పాడారు. అదేవిధంగా ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీసు శాఖ పని చేస్తుందని, ప్రతి నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసమే పోలీసులు ఉఆన్నరనే విషయాన్ని మరవవద్దని తెలిపారు. మహిళల రక్షణ కోసం పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలు, భద్రత యాప్‌లు, సైబర్ క్రైమ్, డయల్ 1930, డయల్ 100 గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గోదావరిఖని టూటౌన్ సిఐ 2 అఫ్జలుద్దీన్, పోలీస్ సిబ్బంది, పోలీసు కళాబృందం సభ్యులు నాతరి శ్రీనివాస్, ఇనుముల సమ్మయ్య, దాసరి సదానందం, దంతెనపల్లి సంపత్, జెరుపుల రవీందర్, దేవ సత్యనారాయణ, దాసరి అమర్ నాథ్, మాజీ రిటైర్డు కళాబృందం సభ్యులు కట్ల భద్రతయ్య కార్యక్రమంలో పాల్గొన్నారు

# మినీ కిట్స్ దశలో వరి రకాల పరిశీలన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామంలో రైతు ఎర్రం మల్లారెడ్డి సాగు చేస్తున్న చిరు సంచుల మినీ కిట్స్ దశలో వరి రకాలను జిల్లా వ్యవసాయాధికారి డి.ఆదిరెడ్డి శుక్రవారం పరిశీలించారు. బిపిటి 5204 రకానికి ప్రత్యామ్నాయంగా సాగు చేస్తున్న ఫైన్ వరి రకాలైన జగిత్యాల పరిశోధన స్థానం వారి రకాలు, కూనారం వరి పరిశోధన స్థానం వారి రకాలు, రుద్రూర్ పరిశోధన స్థానం వారి సూపర్ ఫైన్ రకాలు, రాజేంద్ర నగర్ పరిశోధన స్థానం వారిరకాలు, కర్ణాటక రాష్ట్రం వారి ఏకాటి రాములు, తమిళనాడు రాష్ట్రం వారి వరి రకాలను కునారం వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త శ్రీధర్ సిద్ధితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు రైతులున్నారు.

# పెద్దపల్లి వార్త

# స్వతంత్ర అభ్యర్థిగా నవంబర్ 8న నామినేషన్ వేస్తా !

**- మరోసారి స్పష్టం చేసిన మాజీ ఎమ్మెల్యే సొమారపు సత్యనారాయణ**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండంలో రానున్న ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉంటున్నట్లు మరోసారి మాజీ ఎమ్మెల్యే సొమారపు సత్యనారాయణ స్పష్టం చేశారు. అలాగే నవంబర్ 8వ తేదీన నామినేషన్ కూడా వేస్తున్నట్లుగా ఆయన మరో అడుగు ముందుకు వేసి తెలిపారు. గడిచిన నాలుగు రోజులుగా పండగలు, తనకు వ్యక్తిగతమైన అత్యవసర పనులు ఉన్నందున నాలుగు రోజుల పాటు ప్రచారం జరగలేదని సొమారపు సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు ఆయన శివాజీనగర్‌లోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తాను ఒక రెండు సార్లు ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వహించానని తెలిపారు. ఆయన హయాంలో నీతి నియమాలతో పరిపాలన కొనసాగిందని, అందుకే తనను తిరిగి ఎమ్మెల్యేగా రావాలని అధిక శాతం మంది ప్రజలు కోరుతున్నారని, అందుకే ఈ సారి తిరిగి పోటీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల కోరిక మేరకు తాను ఎన్నికల బరిలో ఉంటున్నానని ఆయన అన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా తాను విజయం సాధిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆయన మిత్రులు, తనను బలపరుస్తున్న మాజీ మేయర్ జాలి రాజమణి, మాజీ కార్పొరేటర్లు పిడుగు కృష్ణ, అడ్లూరి రవి, నాయకులు మంచికట్ల బిక్షపతి, వీరయ్య తదితరులున్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 18వ డివిజన్ అల్లూరులోని గంగిరెద్దుల వాడకు చెందిన ఆవుల భీమయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, 18 డివిజన్ మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండేటి రాజేష్ శుక్రవారం పరామర్శించారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట నాయకులు మార్క రాజు, కొమ్ము ఓదెలు, మీర్జా అప్సర్, పూజారి రాకేష్, సారయ్య నాయక్, బూర్ల సంపత్, బానోతు అనిల్ తదితరులున్నారు.

# బిఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండంలో బిఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మూల విజయారెడ్డి, రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, స్థానిక తిలక్ నగర్ విశ్వం కమ్యూనిటీ హాల్‌లో తిలక్ నగర్ పట్టణ కమిటీ పరిధి 5వ డివిజన్‌లో బిఆర్ఎస్ మహిళా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే చందర్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేయాలని కోరారు. తిలక్ నగర్ పట్టణ కమిటీ అధ్యక్షులు చెలుకలపల్లి శ్రీనివాస్, పట్టణ కమిటీ ఇన్‌ఛార్జి వంగ శ్రీనివాస్, కార్పొరేటర్ కొమ్ము వేణు, కార్పొరేటర్లు పెంట రాజేష్, పాముకుంట్ల భాస్కర్, నాయకులు మాదాసు రాంమ్మూర్తి, కరుక శ్రీనివాస్, మెరుగుచంద్రమౌళి తదితరులున్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రం చీకటి అవుతది

**- కేసీఆర్ పాలనే**
**తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామ రక్ష**
**- బిఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్**

గంగాధర ప్రభాతవార్త:



పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణ రాష్ట్రం చీకటి అవుతుందని కెసిఆర్ పాలననే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని బిఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు గంగాధర మండలం హిమ్మత్‌నగర్, గట్టుభూత్కుర్, చిన్నఆచంపల్లి, ఆచంపల్లి,వెంకంపల్లి, కాసారం గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఓటు వేస్తే తెలంగాణ చీకటి ఆవుతుందని అన్నారు. బిజేపికి ఓటు వేస్తే తెలంగాణ రాష్ట్రాన్ని పెట్టుబడిదారుల చేతిలో పెడతారని అన్నారు. కెసిఆర్ నాయకత్వమే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని అన్నారు. తెలంగాణలో నవంబర్ 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికలనుదృష్టిలో పెట్టుకుని బిఆర్ఎస్ అదినేత ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్ర ప్రజల ఆశలకు అనుగుణంగా ఉందని అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేలా ఉందని మేనిఫెస్టో, అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓటువెయ్యండని అన్నారు. తెల్లరేషన్ కార్డున్న ప్రతి పేదింటికి కెసిఆర్ బీమ పథకం కింద ఐదు లక్షల బీమా ఇవ్వడం ప్రతి కుటుంబానికి సన్నబియ్యం పంపిణిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక ద్రోహి పార్టీలు కాంగ్రెస్ బిజేపి

**- రైతుబందుపై వక్రబుద్దిని బయటపెట్టిన పార్టీలు**
**- చొప్పదండి మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త:

దేశంలోనే కానీ విని ఎరుగని రీతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నం పెట్టే రైతన్న కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతులకు అండగా నిస్తుంటే, కాంగ్రెస్, బిజేపి పార్టీలో నేడు రైత్యు వ్యతిరేక విదానాలను ప్రోత్సహిస్తూ రైతలను మోసం చేస్తూ రైతు వ్యతిరేక ద్రోహులుగా నిలుస్తున్నారని రైతుబందుపై కాంగ్రెస్ బిజేపిల కపట బుద్ది బయటపడిందని చొప్పదండి మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, రామడుగు మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతిలు పేర్కొన్నారు. శుక్రవారం చొప్పదండిలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో చుక్కారెడ్డి మాట్లాడుతూ రైతన్నకు సాయం చేసే ఆలోచన విధానాలతో కెసిఆర్ ముందుకు సాగుతుంటే నేడు కాంగ్రెస్ బిజేపి పార్టీలు రైతులకు అందిస్తున్న పథకాలను వద్దనడం విచారకరమన్నారు. రైతులకు ఎంతోమేలు చేసే రైతుబందు పథకాన్ని దిగ్విజయంగా రాష్ట్రంలో అమలు పరుచడంలో రైతన్న కళ్లలో చిరునవ్వు బిందువులను చిగురింపచేస్తుంటే మరో పక్క రైతుల ద్రోహులైనకాంగ్రెస్ బిజేపి పార్టీలు నేడు రైతులకు రైతుబందును అపమంటూ ఎన్నికల కమీషన్‌కు వెళ్లడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికలు ఐదు సంవత్సరాలకు ఒకసారి వస్తాయి కాని రైతులు ఏడాదికి మూడు పంటలు పండిస్తూ ఉంటారు. ఈ పంటలకు రైతులకు పెట్టుబడి సాయం తప్పకుండా



అవసరం అలాంటిదని రైతులకు పెట్టుబడి సాయంకు ఉపయోగపడే రైతుబందును ఇవ్వకూడదు అంటూ ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేయడం ఎక్కడ ఎంతటి దారుణమని రైతాంగం అంతా గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో రైతు వ్యతిరేక పార్టీలైన కాంగ్రెస్ బిజేపిలకు తెలంగాణ సమస్త రైతాంగం తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో చొప్పదండి మార్కెట్ వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, డైరెక్టర్లు ఏనుగు స్వామి రెడ్డి, దీటి మధు, ఆనంద్, భూమయ్య, ఇసుక మల్ల మధు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్నా చట్టాలను గౌరవిస్తుంది

**- కరీంనగర్ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న, ప్రతి పక్షంలో ఉన్న చట్టాలను గౌరవిస్తుందని కరీంనగర్ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఎప్పుడు అధికార దుర్వినియోగం చేయలేదని అన్నారు. 2014,2018 లో టిఆర్ఎస్ అధికార దుర్వినియోగం చేసిందని రైతు బందు విషయంలో బిఆర్ఎస్‌నాయకుల మాటలు హద్దులుదాటు తున్నాయని అన్నారు. గతంలో రైతులకు ఉచిత కరెంటు రైతు రుణమాఫీ బకాయిలు మాఫీ కరెంటు రుణాలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని అన్నారు. మీరు మాతో పొత్తులో ఉన్నప్పుడే సంస్కరణలు చేస్తామని రైతుకుమినిమమ్ సపోర్టు ప్రైజు తెచ్చిందని మేము లిస్టులో లేని పంటలు కూడా ఆనాడు కాంగ్రెస్ పార్టీ తరుపున కొన్నామని అన్నారు.తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం చాలావరకు పంటల్ని కొనలేని పరిస్థితని, రైతుల్ని నెలల తరబడి నిరీక్షింప చేయడం వల్ల రైతులకు నష్టాలు, మరణాలు



సంబవిస్తున్నాయని అన్నారు. పాల కేంద్రాలను, కోళ్ల పరిశ్రమలను అభివృద్ధి చేసిందని అన్నారు. 78 కోట్ల రుణమాఫీ మా కాంగ్రెస్ పార్టీ హయంలో జరిగిందనిఅన్నారు. 2018 లో దరణి పేరుతో తెలంగాణలో అధికారిక కుంబకోణం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాక్షులు సంబోజి సునిల్, మాజీ సర్పంచ్ గుండు మల్లయ్య, యువ నాయకుడు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ మహాసభల పోస్టర్ విడుదల

ఓదెల, ప్రభాత వార్త:

హైదరాబాద్‌లో అక్టోబర్ 29,30 వతేదిల్లో జరగనున్న అఖిలభారత యువజన సమాఖ్య రాష్ట్ర రెండవ మహా సభలను జయప్రదం చేయాలని, విద్యా, వైద్యం, ఉపాధీ హక్కుల సాధన కోసం నిరంతరం పోరు ఏఐవైఎఫ్ పెద్దపల్లి జిల్లా నాయకులు తాళ్ళపల్లి సురేందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఓదెల మండలం కనగర్తి గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏఐవైఎఫ్ రాష్ట్ర రెండో మహాసభల వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తాళ్ళపల్లి సురేందర్ మాట్లాడుతూ.... విద్య, వైద్యం, ఉపాధీ హక్కుల సాధన కోసం ఏఐవైఎఫ్ నిరంతర పోరు చేస్తుందని, పాలకులు అవలంభిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై రాష్ట్రవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఏఐవైఎఫ్ కు ఉన్నదని తెలిపారు. నేడు రాష్ట్రంలో టిఆర్ఎస్, కేంద్రంలో బిజెపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై ఈ మహాసభల్లో నిర్దిష్టంగా చర్చలు జరుగుతాయని త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ మహాసభలు ప్రసారాన్ని సంచరించుకోనుట్లు వారు తెలిపారు. అందుకే ఉద్యమాలకు కొలువైన హైదరాబాద్ లో రాష్ట్ర మహాసభలకు వేదిక కానున్నాయని ఈ మహసభలను యువత, మేధావులు సమాజ నిర్మాణ బోధకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు పరికిపండ్ల నరేందర్, వేల్పుల హరీష్, కొలిపాక శ్రీనివాస్, పెండెం కుమార్, కొలిపాక మహేష్, గాజుల అజయ్, అభిలాష్, ములుపోజు శ్రీనివాస్, గజ్జల రాజ్ కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## కాంగ్రెస్‌లో చేరికలు

గంగాధర ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడం కోసమే పార్టీలో చేరుతున్నట్లు చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జీ మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలంలోని నాగిరెడ్డిపూర్ గ్రామంలో పలువురు బిఆర్ఎస్‌కు చెందిననాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్న సందర్భంగా మాట్లాడారు. గ్రామ మాజీ సర్పంచ్ గంగాధర సింగిల్ విండో డైరెక్టర్ చొప్పదండి నియోజకవర్గ మాజీ సర్పంచ్‌ల పోరం అద్యక్షులు ఆకుల ఆంజనేయులు, కురుమ యాదవ్ సంఘం మాజీ అద్యక్షులు ఐలయ్య, పృద్వి తదితరులు చేరారు.

## మూడు పార్టీల అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలంలో మూడు పార్టీల అభ్యర్ధులతో పాటు కార్యకర్తలఉు పోటాపోటీగా పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. మండలంలోని ముత్తారం, మక్త, కన్నాపూర్, గద్దపాక, కాచాపూర్ గ్రామాలతో పాటఉు పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆరెపల్లి మోహన్, శంకరపట్నం జడ్‌పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం గ్రామాల్లో రోడ్ షోలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల మండల శాఖ అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్, ఏనుగుల అనిల్, గంట మహిపాల్, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, ఆయా పార్టీల కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేత గడప గడపకు ప్రచారం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్‌లో బిఆర్ఎస్ నేతలు గడప గడపకు ప్రచారంనిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పథకాలను వివరిస్తూ పార్టీ అభ్యర్థి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌ను గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ తుంగాని సమ్మయ్య, ఉప సర్పంచ్ మద్దెల దేవాకర్, వార్డు మెంబర్లు పెయ్యాల సుమలత రవి, తాండ్ర నర్సమ్మ మధూకర్, సోమిడి శ్రీను, సింగల్ విండో వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డి, మాజీ సర్పంచ్ దుబాసి దేవేంద్ర శ్రీనివాస్, మాజీ కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య, మాజీ సింగల్ విండో వైస్‌చైర్మన్ గట్టు రమేష్, గ్రామ అధ్యక్షుడు నిమ్మతి రమేష్, అధ్యక్షుడు నిమ్మతి రమేష్, ఉపాధ్యక్షుడు మెరుగు రమేష్, యూత్ అధ్యక్షులు కలవేన సంతోష్, భూపల్లి అజిత్, అల్లం ప్రశాంత్, భూపల్లి శశిధర్, సాధ కుమార్, రంగు శ్రీను, మహేష్, మొగిలి, మద్దెల మొగిలి తదితరులున్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన రాయల్ రెడ్డీస్ యూత్ సభ్యులు

వేములవాడ, ప్రభాతవార్త.

బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యే గులాబీ గూటిలో చేరుతున్నామని, బిఆర్ఎస్ పార్టీతోనే, సిఎం కెసిఆర్ నాయకత్వంలోనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందనే నమ్మకం తమకు ఉందని కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన రాయల్ రెడ్డీస్ యూత్ సభ్యులు స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న పనుల పట్ల ఆకర్షితులై శుక్రవారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, పార్టీ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి బోయినపల్లి వినోద్ కుమార్ సమక్షంలో జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు ఆధ్వర్యంలో రెడ్డి సంఘం యువకులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఉద్యోగులు, యువ రైతులు సుమారు 50 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వినోద్ కుమార్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ పార్టీలో నూతనంగా చేరిన యువకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం శ్రమించాలని కోరారు. అనంతరం పలువురు యువకులు మాట్లాడుతూ 2000 సంవత్సరం తర్వాత జన్మించిన తాము, ఉద్యమ కాలంలో బడి పిల్లలుగా ఉన్నామని, ఉద్యమ నేత కెసిఆర్ నాయకత్వంలో జరిగిన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంతో పాటు రాష్ట్రం ఏర్పాటైన తరువాత సిఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం సాధించిన ప్రగతిని గమనించుకుంటూ ఎదిగామని, గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులమై ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీలో చేరామని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించుకునే క్రమంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబంలో భాగస్వామ్యం కావాలని, అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మంత్రి కెటిఆర్ నాయకత్వంలో విదేశీ పెట్టుబడులతో రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవ ుతున్నాయని, ఈ పరిణామం తమ లాంటి యువకులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. పార్టీలో నూతనంగా చేరిన తాము వేములవాడ నియోజక వర్గ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు గెలుపు కోసం అహర్నిషలు కృషి చేస్తామని, వేములవాడ గడ్డపై మరోసారి గులాబీ జెండా రెపరెపలాడేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# వేములవాడ బిజెపి టికెట్ చెన్నమనేని వికాస్‌కే ఇవ్వాలి

– బిజెపి పదాధికారుల సమావేశంలో ఏకవ్యాక్య తీర్మాణం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ నియోజక వర్గ బిజెపి టికెట్ చెన్నమనేని వికాస్‌కే ఇవ్వాలని బిజెపి పదాధికారుల సమావేశంలో ఏకవ్యాక్య తీర్మాణం చేశారు. వేములవాడ పట్టణంలోని బీమేశ్వర గార్డెన్‌లో శుక్రవారం అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నమనేని వికాస్‌కు వేములవాడ నియోజక వర్గ బిజెపి టికెట్ కేటాయిస్తే గెలుపు సునాయాసమని ధీమా వ్యక్తం చేశారు. మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడి జైలుకు వెళ్లాడని, గత కొంత కాలంగా పార్టీకి ఎనలేని సేవలు చేశాడని గుర్తు చేశారు. విద్యా సాగర్ రావు కుమారుడైన వికాస్ నాలుగు సంవత్సరాలుగా సామాజిక సేవలు చేస్తున్నారని తెలిపారు. కొద్ది రోజుల కిందట బిజెపిలో చేరిన కొంత మంది నాయకులు వ్యక్తిగత ఇమేజ్‌ను పెంచుకోవడానికి సోషల్ మీడియా వేదికగా పార్టీ



నిర్ణయాలకు విరుద్ధంగా మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వేములవాడ అసెంబ్లీ బిజెపి అభ్యర్థిగా వికాస్‌కు టికెట్ ఇస్తే గెలిచే అవకాశాలు ఉంటాయని అన్నారు. వికాస్‌కే టికెట్ కేటాయించాలని తీర్మాణం చేసి, రాష్ట్ర, జాతీయ నాయకత్వానికి పంపారు. నియోజక వర్గ బిజెపి నాయకులు, కార్యకర్తలు, పదాధికారుల అభిప్రాయాలను గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో కెసిఆర్, కెటిఆర్‌లకు ఓటమి భయం పట్టుకుంది

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలంలోని గండి లచ్చపేట, కస్బెకట్కూర్ గ్రామాల్లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో భాగంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేకే మహేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను చూసి కెసిఆర్, కెటిఆర్‌లకు నిద్ర పడతలేదంటూ పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని చరిత్ర ఉందని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం 1200 మంది యువకులు చనిపోతే ఆ తల్లుల కడుపు కోతల గోడు చూసి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని అన్నారు. ప్రశ్నించే గొంతుకలను పోలీసులతో అణగదొక్కుతున్నారని మండిపడ్డారు. సిరిసిల్లలో అవినీతి రాజ్యమేలుతుందని అన్నారు. రైతులకు రుణ మాఫీ చేస్తానని చెప్పి కెసిఆర్ అన్నదాతలను మోసం చేసిండని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 2లక్షలను



ఏకకాలంలో రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు అసెండ్ భూములు ఇస్తే వాటిని సైతం అమ్మకానికి పెట్టిన ఘనత బిఆర్ఎస్‌దేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని భారీ మెజారిటీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల కమిటీ నాయకులు, మహిళా కమిటీ నాయకులు, యూత్ నాయకులు, గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ 2024 క్యాలెండర్ ఆవిష్కరణ

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ 2024 క్యాలెండర్‌ను శుక్రవారం ఆలయ స్థానాచార్యులు అప్పాల బీమాల శంకర్ శర్మ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఈవో కృష్ణ ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో ప్రతాప నవీన్, పర్యవేక్షకులు గోలి శ్రీనివాస్, సిరిగిరి శ్రీరాములు, నాగుల మహేష్ ఉన్నారు.



# పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

చందుర్తి, ప్రభాతవార్త.



పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా చందుర్తి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాల, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోలీసుల విధులను గురించి వివరించారు. ఏదైనా నేరం జరిగినప్పుడు ఫిర్యాదులు తీసుకోవడం, విచారించడం, కేసులు కట్టడం, శిక్షలు వేయడం, ఒక్కో అధికారి విధులను గురించి వివరించారు. అలాగే పిల్లలకు 100 డయల్, సైబర్ నేరాలు జరిగినప్పుడు డయల్ చేయాల్సిన 1930 పట్ల అవగాహన కల్పించారు. సమాజంలో పోలీసుల పాత్ర గురించి వివరిస్తూ, సమాజంలో జరిగే అసాంఘిక కార్యలాపాల గురించి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## హత్యాయత్నం కేసులో ఇద్దరు నిందితుల రిమాండ్

వేములవాడ, ప్రభాతవార్త.

హత్యాయత్నం కేసులో ఇద్దరు వ్యక్తులను శుక్రవారం రిమాండ్ చేశామని పట్టణ సిఐ కరుణాకర్ తెలిపారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని శాత్రాజ్‌పల్లి గ్రామంలో ఇటీవల గుడిసె తిరుపతిపై హత్యాయత్నానికి పాల్పడిన ఇద్దరు నిందితులను గుడిసె కరుణాకర్, కార్తీక్‌లను పక్కా సమాచారంతో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని అన్నారు.

## బిఆర్ఎస్ నేతల కుటుంబాలను పరామర్శించిన మంత్రి కెటిఆర్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



మంత్రి కెటిఆర్ శుక్రవారం తంగళ్ళపల్లిలో పర్యటించారు. ఈ మేరకు మండేపల్లి గ్రామంలో ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాసు గౌడ్ అన్న బండి బాలరాజు గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి ఇంటికి వెళ్లి మంత్రి కెటిఆర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం మండలంలోని భరత్ నగర్ సర్పంచ్ పిట్ల నాగరాజు తండ్రి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఇక్కడ మంత్రి కెటిఆర్ వెంట జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, ఎంపిపి పడగల మానస రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పూసపల్లి సరస్వతీ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పుర్మాని రామలింగారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, తంగళ్ళపల్లి ఎంపిటిసి కోడి అంతయ్య, మండపల్లి సర్పంచ్ గణప శివ జ్యోతి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణారెడ్డి, ఎఎంసి డైరెక్టర్ సద్ద రోజా, బిఆర్ఎస్ నాయకులు రఘుపతి రెడ్డి, కొత్త సంతోష్, నక్క రవి, భాస్కర్ తదితరులున్నారు.

## పోలీసు సేవలపై ఓపెన్ హౌస్ ద్వారా విద్యార్థులకు అవగాహణ కల్పించిన ఎస్ఐ వెంకటేశ్వర్లు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలలో భాగంగా పలు పాఠశాలల విద్యార్థులకు ఓపెన్ హౌస్ ద్వారా పోలీస్ సేవలపైఎస్ఐ వెంకటేశ్వర్లు అవగాహన కల్పించారు. ఈ మేరకు పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ, ఆయుధాలు, పోలీస్ స్టేషన్ ఆవరణ, ఎస్‌హెచ్ఓ రూం, స్టేషన్ రైటర్, రిసెప్షన్, ఆయుధాలు వాడే తీరును, సాంకేతికతను, తదితర పరిసరాలను విద్యార్థినీ, విద్యార్థులకు వివరించారు. పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు రాగానే విచారణ చేసి ఏ విధంగా కేసు నమోదు చేస్తారో అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా వాహనాలపై దురుసుగా తిరుగుతూ ఈవ్ టీజింగ్ చేస్తే 100కు డయల్ చేయాలని విద్యార్థులకు వెల్లడించారు. పోలీసు శాఖలో వినియోగించే ప్రతి ఆయుధం పట్ల విద్యార్థులలో అవగాహన కల్పించడం లక్ష్యంగా ఓపెన్‌హౌస్ ప్రతీ ఏటా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ ఒక్కరూ పోలీసులు అందిస్తున్న సేవలపై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులున్నారు.

# గడప గడపకు బిఆర్ఎస్ మ్యానిఫెస్టోను తీసుకెళ్లాలి

## బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్

మంథని - ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు అయోమయంలో పడేస్తారని ప్రజలు ఎవరూ అయోమయానికి గురికాకుండా ఆలోచించి ఓటు వేయాలని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మంథనిమండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాటా ్లడారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా పవనాలువీస్తున్నాయని కార్యకర్తల్లో ఉత్సాహం వెల్లివిరుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండాలు మోసే కార్యకర్తలను చూస్తుంటే ఇంత అమాయకులు ఇంకా ఉన్నారా అని అనిపిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర ్తలు చెపుతున ్న అబద్దాలను బిఆర్ఎస్ కార్యకర్తలు కట్టడి చేయాలన్నారు. తాను ఎమ్మెల్యేగా చేసిన సేవలను ప్రజలకు తెలియనీయకుండా కాంగ్రెస్ నాయకులు తనపైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అబద్దాలను నమ్మిన ప్రజలను తనను దూరం చేసుకున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి మంథని ప్రాంతానికి ఏం చేయలేదని తన పార్టీ అధికారంలో లేదని ప్రజలను మోసం చేశాడన్నారు. నియోజకవర్గంలో పెద్దసంఖ్యలో ఉన్న ప్రజలు కేవలం మూడు ఓట్లు ఉన్న కుటుంబానికి అప్పగిస్తున్నారని దీనిపైన ప్రజలు ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ నాయకులు మంథనిలో ఏం చేస్తారో చెప్పటం



లేదని గ్యారెంటీ పథకాలతో మాత్రమే ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. కెసిఆర్ అనేక గొప్పపథకాలను అమలు చేశాడని మరిన్ని పథకాలను అమలుచేయటానికి మ్యానిఫెసో ్టను ప్రకటించాడన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలు మ్యానిపెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి వివరించాలన్నారు. తనను ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే తమ ట్రస్టు ద్వార మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టుతామన్నారు. ఉన్నత చదువులు చదువుకునే వారికి సహాయం చేయటతో పాటు ప్రతిసంవత్సరం సామూహిక వివాహాలు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్‌చైర్‌పర్సన్ పుట్ట శైలజ, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపుశంకర్‌గౌడ్,ముని ్సపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, ఆకుల కిరణ్‌తో పాటు మండలంలోని బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

తొమ్మిదేండ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గానికి,కాల్వశ్రీరాంపూర్ మండలానికి చేసింది ఏం లేదు అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కెజీఎన్ ఫంక్షన్‌లో కునారం,వెన్నంపల్లి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్,మాజీ సర్పంచ్,సింగిల్ విండో వైస్ చైర్మన్,వార్డు సభ్యులు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు వారితో సుమారు 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణారావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కునారం గ్రామానికి చెందిన డొక్కెన విజయ మొగిలి(సర్పంచ్),వార్డు సభ్యులు ఏడెల్లి పద్మ మోండేశ్,మండల కొమురమ్మ సమ్మయ్య,కోట శ్రీలత కుమార్‌తో పాటు,వెన్నంపల్లి గ్రామం మాజీ సర్పంచ్‌లు పనస మల్లయ్య,వెళ్లూరు రమేష్,మాజీ వార్డు సభ్యులు కాదశిశంకర్,బియ్యాల లింగయ్య, ఉపసర్పంచ్ సమ్మయ్య, శివాలయం టెంపుల్ మాజీ చైర్మన్ గొస్కుల సమ్మయ్య,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు విజేందర్‌రెడ్డి,పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ రెండుసార్లు ఒకే కుటుంబానికి ఓట్లు వేసి గెలిపిస్తే అనేక పదవులు పొంది ఈ ప్రాంతానికి,ప్రజలకు ఏమీ చేయలేదని,నాటి నుంచి నేటి వరకు ఏమీ చేయకుండా మళ్లీ ఎన్నికలు వస్తున్నాయని ఓట్ల కోసం వస్తున్నారని అన్నారు. పైసలతో ఓట్లను కొనాలని చూస్తున్నారు. వారికి తగిన బుద్ధిచెప్పాలని నియంతపాలనను బొంద పెట్టాలని అన్నారు. ఈనాడు అధికారంలో ఉండి



పెద్దపల్లి నియోజకవర్గంలో ఇసుక,మట్టి మాఫీయాలతో నియోజకవర్గన్ని నాశనం చేసారు. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు ప్రతి ఒక్కరు గొప్పగా ఆలోచన చేసి అండగా నిలువాల్సిన అవసరం ఉందని అన్నారు. పెద్దపల్లి లాంటి ప్రాంతంలో జెడ్పిటిసి లను,సర్పంచ్‌లను,ఎంపిటిసి లను,యువకులను రాజకీయంగా ఎదిగనియ్యకుండా స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చేస్తున్నారని,ఇప్పటికే ఎంతోమంది నాయకులను రాజకీయంగా అణిచివేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత గొప్పగా ఆలోచించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య, కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్,లంక సదయ్య, మండల అధ్యక్షులు గజ్జనవేని సదయ్య,ఎండి మునీర్,రావి సాదనందం,అరెల్లి రమేష్,బంగారి రమేష్,మాధసు సతీష్,అల్లం దేవేందర్,శివకృష్ణ,ఎండి ఖలీం,ఎండి సజ్జు,పులి ఇంద్రకరణ్‌రెడ్డి,పొట్యాల మొండయ్య, రానవేణి శ్రీనివాస్,ఎండి రహీమ్,కొత్తూరు మొండయ్య, కర్ర రాజేశం,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యువకులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీ పథకాలతో గడపగడపకు మాజీ ఎమ్మెల్యే విజ్జన్న

## గ్రామ గ్రామాన విజ్జన్నకు మంగళహారతులతో స్వాగతం

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని గూడెం, నాంసానిపల్లి గ్రామంలో శుక్రవారం గడపగడపకు పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీ అమలు చేసే ఆరు గ్యారంటీ పథకాలను టిపిసిసి ఉపాధ్యక్షులు, పెద్దపల్లి మాజీ శాసన సభ సభ్యులు చింతకుంట విజయ రమణ రావు వివరించారు. గ్రామ గ్రామాన మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విజయ రమణ రావు మాట్లాడుతూ.... రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాలక్ష్మి పథకంతో పాటు ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ప్రతి మహిళకు రూ. 2500 నగదు, రూ. 500 లకే గ్యాస్ అందిస్తామని తెలిపారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ, రాష్ట్రంలోని ప్రజలందరికి ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వైద్యం అందించడంతో పాటు విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తామని తెలిపారు. ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షలతో ఇళ్ళ నిర్మాణం చేపడతామని తెలిపారు. మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం ద్వారా రైతులకు, కౌలు రైతులకు ఎకరాకు 15వేలు, వ్యవసాయ కూలీలకు 12వేలు, వరి క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్, యువ వికాస పథకం ద్వారా విద్యార్థులకు ఐదు లక్షల



విద్య భరోసా రుణం, చేయూత పథకం ద్వారా 4000 పింఛన్ అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, అంబాల కొమురయ్య, తిప్పారపు సదయ్య, పడాల రాజు, తిప్పారపు సంపత్, అంకం రమేష్, రాగిడి రవీందర్ రెడ్డి, రజనీకాంత్, ఆళ్ళ సుమన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వంగ శ్రీనివాస్, కంకణాల భాస్కర్ రెడ్డి, ప్రభాకర్, చంద్రమౌళి, వీరవేణి శంకర్, ముంజల రాజేశం, చింతం కుమారస్వామి, నాగపురి రవి, సంతోష్, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త



# బిఆర్ఎస్ అభ్యర్ధిని గజమాలతో సత్కరించిన సైదాపూర్ మండల ప్రజా ప్రతినిధులు

## జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన హుస్నాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్

సైదాపూర్, ప్రభాత వార్త:



వె - సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి, లస్మన్నపల్లి, ఆరెపల్లి, సోమారం గ్రామపంచాయతీ అలాగే అనుబంధ గ్రామాలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు మహిళల కోలాటాలతో డప్పుచప్పుళ్ళతో, ఒగ్గుడోలుతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.... గత ప్రభుత్వాలు పల్లెలను పట్టించుకోలేదని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో పల్లెల రూపురేఖలు మార్చమని అన్నారు. గ్రామాల్లో సిసి రోడ్డు, బిటి రోడ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠదామాలు, సెగ్రిగేషన్ షెడ్లు, క్రీడా మైదానాలు ఏర్పాటు చేశామని, ప్రజలకు అంటు వ్యాధులు ప్రబలకుండా గ్రామాలను, తండాలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నామని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే సైదాపూర్ మండల ముఖచిత్రం మారిందని, సైదాపూర్ మండల కేంద్రాన్ని మరింతగా అభివృద్ధి కొనసాగడానికి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సతీష్ కుమార్ కోరారు. ప్రజలందరూ చప్పట్లతో సతీష్ కుమార్ ను అభినందించారు. వివిధ గ్రామాల్లో ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటింటికి కాంగ్రెస్ నాయకుల ప్రచారం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 16వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం తిరుపతి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. పార్టీ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, కార్పొరేటర్ బదావత్ శంకర్ నాయక్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ కమిటీ, సోనియా గాంధీ తెలంగాణకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా బూత్‌లో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సొప్పదండి దుర్గాప్రసాద్, పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, యాదగిరి తిరుపతి, కిషన్ నాయక్, దేవనపల్లి చక్రపాణి, అనుమ రాములు, సారయ్య నాయక్, మార్క రాజు, మెతుకు అవినాష్, శ్రీనివాస్, నరేష్, శేఖర్, కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

# రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ని రైతులు నమ్మేపరిస్థితి లేదు

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్

మంథని - ప్రభాతవార్త

రాష్ట్రంలోని రైతాంగం అందరు కాం గ్రెస్ పార్టీ వెంట ఉన్నారని తెలుసుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ఓట్ల కోసం రైతుబంధును పోలింగ్‌కు రెండు రోజుల ముందు ఇవ్వటానికి ఓట్ల రాజకీయం చేస్తుందని బిఆర్ఎస్ ప్రభుత్వానికి దమ్ముంటే నోటిఫికేషన్‌కు ముందు రైతుల ఖాతాల్లో రైతుబంధును జమచేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం యాసంగి పంటకు రైతులకు పెట్టుబడి కింద జనవరి నెలలో రైతుబంధు ఇస్తే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రైతుల ఓట్ల కోసం పోలింగ్‌కు ముందు రైతుబంధు ఇవ్వటాన్ని కాంగ్రెస్ పార్టీ తప్పుపడుతుందన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు ఓట్లను ప్రభావితం చేసేవిధంగా పోలింగ్‌కు ఒకరోజు ముందు ఎందుకు ఇస్తారతని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు రైతుల వెంట ఉంటుందని రైతు పక్షపాతి కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రైతుల మద్దతును కోల్పోయిందని ఆయన అన్నారు. వేసంగి పంటలను వేయవద్దని చెప్పిన బిఆర్ఎస్ పార్టీ మాటలను రైతులు నమ్మే పరిస్థితిలో లేరనన్నాను. వేవంగి పంటలకు సంబంధించిన కొనుగోలు కే ంద్రాలను ఎత్తివేసిన సంగతి అందరికి తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు బంధు ఏనాడు వద్ద నలేదన్నారు. రైతుల విషయంలో బిఆ ర్ఎస్ పార్టీ చౌక బారు ప్రకటనలు చేయటం సి గ్గు చేట న్నారు. గత పంటల సీజన్‌లో రై తుల నుండి పంట క్విం టాళులుకు 10s ిలోలు తరుగు తీసిన విషయాన్ని గుర్తు చేశారు. రైతులకు 24గంటల ఉచిత కరంటు అంటు చెపుతున్న ప్రభుత్వం 8గంటలు కూడ ఇవ్వటం లేదని రైతులను మభ్యపెట్టే విధంగా మాటలు చెపుతున్న బిఆర్ఎస్ నాయకులు రైతుల విషయంలో దానని అమలు చేయటం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎకరం భూమి ఉన్న రైతుకు పెట్టుబడి సాయం రూ.12వేలు చేస్తామని చెప్పినామని దానిని వెంటనే అమలుచేస్తామన్నారు. అదేవిధంగా కౌలురైతులకు కూడ పెట్టుబడి సాయం రరూ.12వేలు అందిస్తామని కాంగ్రెష్ పార్టీ దైర్యంగా ప్రకటించిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ కౌలురైతు గురించి మాట్లాడటం లేదని బిఆర్ఎస్ పార్టీకి రైతుల పట్ల ప్రేమ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ క్వింటాళులుకు రూ.500బోనస్ ఇస్తామని చెపి ్పందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ముంపు రైతుల గురించి బిఆర్ఎస్ పార్టీ ఎందుకు మాట్లాడటం లేదన్నారు. అదేవిధంగా ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్న సమయంలో మంథనిలో బిఆర్ఎస్ నాయకులు పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయటాన్ని ఆయన తప్పుపట్టారు. దీనిపైన తాము చట్టపరంగా ముందుకు పోతామని ఆయన తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలోదిష్టిబొమ్మలు దగ్ధం చేయకూడదని దీనిపైన అధికారులు స ్పందించాలన్నారు. రైతులకు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6గ్యారెంటీ పథకాలను ప్రజలు, రైతులు ఆదరిస్తున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రైతులపైన సవితి తల్లి ప్రేమ చూపుతుందని దీనిని రైతులు నమ్మే పరిస్తితిలో లేరన్నారు. వచ్చే ఎన్నికల్లో రైతలందరు కాంగ్రెస్ పార్టీ వెన్నంటే ఉన్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి స్వరూప్, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు, వర్కింగ్‌ప్రసిడెంట్ బూడిద శంకర్, పోతారం సర్పంచ్ జాగరి స్వప్న సదానందం, జిల్లా ఉపాధ్యక్షుడు కుడుదుల వెంకన్న కాంగ్రెస్ నాయకులు పార్వతి కిరణ్, మంథని రాకేష్, ఎంపిటిసి సత్యవతి రాజయ్య, ఎడ్ల మదూకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# సునీల్‌రెడ్డికి రోజురోజుకు పెరుగుతున్న సానుభూతి

## బిజెపి టికెట్ సనీల్‌రెడ్డి ఇవ్వాలని అధిష్టానం పై ఒత్తిడి

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలో బిజెపి పార్టీ టికెట్‌ను రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డికి ప్రకటించటంలో పార్టీ అధిష్టానం మీనమేషాలు లెక్కించటంతో నియోజకవర్గంలో సునీల్‌రెడ్డికి రోజురోజుకు సానుభూతి పెరుగుతుంది. నమ్మిన పార్టీని అంకిత భావంతో కష్టపడి పైకితీసుక రావటానికి నిరంతరం కృషిచేసే సునీల్‌రెడ్డి పార్టీ అధిష్టానాలు టికెట్ కేటాయించే సమయంలో సునీల్‌రెడ్డి అన్యాయం చేస్తున్నాయని ప్రజలు భావిస్తున్నారు. రాజకీయంగా ఏలాంటి మరకలు లేని స్వచ్ఛమైన వ్యక్తిగా గుర్తింపు ఉన్న సునీల్‌రెడ్డి విషయంలో బిజెపి పార్టీ అధిష్టానం నాన్చే దోరణిలా వ్యవహరించటం పట్ల నియోజకవర్గంలోని బిజెపి కార్యకర్తలు నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ విషయంలో సునీల్‌రెడ్డికి అన్యాయం జరిగిన విషయం నియోజవర్గంలోని ప్రతి ఒక్కరు నేటికి చర్చించుకుంటారు. అనాటి నుండి నేటి వరకు మంథని నియోజకవర్గంలోని ప్రజలకు సునీల్‌రెడ్డి పట్ల సానుభూతి ఉంది. ప్రస్తుతం బిజెపి పార్టీకూడ సునీల్‌రెడ్డి ద్వార నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయించుకుని తీరా టికెట్ విషయంలో మీనమేషాలు లెక్కించటం ఎంతవరకు సమంజసమని ప్రజలు భావిస్తున్నారు. బిజెపి మొదటి లిస్టులోనే సుల్‌రెడ్డికి పార్టీ టికెట్ కేటాయిస్తుదని భావించిన కార్యకర్తలకు నియోజకవుర్గం ప్రజలకు పార్టీ అదిస్టానం అంసతృప్తికి గురిచేయగా నేడు టికెట్ కేటాయింపులో సైతం వివక్షచూపే ప్రయత్నం చేస్తుందని ప్రచారం రావటంతో నియోజకవర్గంలో సునీల్‌రెడ్డి పట్ల మరింత సానుభూతి పెరిగింది. ప్రస్తుతం మంథని నియోజకవర్గంలో అధికార బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీలకు ధీటుగా ప్రత్యామ్నాయంగా బిజెపిపార్టీని తయారు చేసిన సునీల్‌రెడ్డికి అధిష్టానం టికెట్ కేటాంపులో ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందో తెలియక కార్యకర్తలు అయోమయంలో పడుతున్నారు. మంథని టికెట్ విషయంలో బిజెపి అధిష్టానం వెంటనే నిర్ణయం ప్రకటించాలని బిజెపి అభిమానులు కోరుతున్నారు.




# గడపగడపకు బిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

కమాన్‌పూర్ - ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రతి గడపకు బిఆర్ఎస్ ప్రభుత్వంలోనేన్యాయం జరిగిందని ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన ఎని ్నకల మ్యానిఫెస్టోను బిఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటికి తీసుకెళ్లాలని మండల పార్టీ అద్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గుండారం, పెంచికల్‌పేట,బుర్రకాయల పల్లిలో గడప గడపకు బిఆర్ఎస్ కార ్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో లబ్దిపొందని గడపలేదన్నారు. దేశం గర్వించేస్థితిలో బిఆర్ఎస్ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. కెసిఆర్ భీమా పథకం ప్రతి కుటుంబానికి భరోసా ఇస్తుందన్నారు. పలు సంక్షేమ పథకాలను పెంచటంతో పాటు గ్యాస్‌ధరకు రూ.400ఇచ్చే విదంగా మ్యానిఫెస్టోను రూపొందించటం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు తాటికొండ శంకర్, కొండ వెంకటేశ్, నాయకులు గడప కృష్ణమూర్తి, బొమ్మగాని అనిల్‌గౌడ్, రాచకొండ చంద్రమౌళి, అవునూరి బాగ్య, రాచకొండ రవి, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త

# కిసాన్‌సెల్ జిల్లా కార్యదర్శిగా కొమురయ్య యాదవ్

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



కిసాన్‌సెల్ జిల్లా కార్యదర్శిగా కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన జంగిలి కొమురయ్యయాదవ్‌ను నియమిస్తూ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి, ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు అదేశాల మేరకు కొమురయ్య యాదవ్‌కు నియమించినట్లు జిల్లా చైర్మన్ తెలిపారు. కాగా జిల్లా కిసాన్‌సెల్ కార్యదర్శిగా తనను నియమించినందుకు ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు, రాష్ట్ర అద్యక్షుడు అన్వేష్‌రెడ్డి, జిల్లా అద్యక్షుడు సురేందర్‌రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఓటర్ల కోసం కంట్రోల్ రూం ఏర్పాటు

మంథని - ప్రభాతవార్త



అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా శుక్రవారం మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఓటర్ల కోసం 24గంటలు అందుబాటులో ఉండేవిధంగా కంట్రోల్‌రూం తో పాటు హెల్ప్‌లైన్ సెంటర్‌ను ఎన్నికల రిటర్నింగ్ అదికారి హనుమనాయక్ ప్రారంభించారు. ఇక్కడ పనిచేసే సిబ్బంది 24గంటలు అందుబాటులో ఉంటారని వీరు ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత అధికారులకు తగు చర్యల నిమిత్తం పంపించటం జరుగుతుందన్నారు. హెల్ ్ప్లైన్ నంబర్ 8333842678 ద్వార ప్రజలు పిర్యాదుచేయవచ్చునని ఆయన తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార ్యక్రమంలో మీడియా నోడల్ అధికారి తూము రవిందర్, మంథని తాహసీల్దార్ రాజయ్య, డిటి మానస తదితరులు పాల్గొన్నారు.

# ఎలిగేడులో బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

ఎలిగేడు,ప్రభాతవార్త :



పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని శుక్రవారం ఎలిగేడు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రా నర్స య్య,బిఆర్ఎస్ మండల అధ్య క్షుడు బైరెడ్డి రాంరెడ్డిల ఆధ్వ ర్యంలో ఇంటింటా ప్రచా రాన్ని నిర్వహించారు. ప్రజలకు వివరించి ప్రజా సంక్షేమ పథకాలను ఆమలుచేసి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. పెద్దపల్లి నియోజకవర్గంలో దాసరి మనోహర్‌రెడ్డిని మూడవసారి హ్యాట్రిక్ సాధించేలా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కవ్వంపల్లి లక్ష్మీ దుర్గయ్య,బాపయ్య,నాతరి పోచయ్య,బసంపల్లి వినోద్,నారాయణ,కప్పల సాయిలు,అనిల్,కప్పల సతీష్‌లతో పాటు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

- అన్ని వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు - సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**పెగడపల్లి - ప్రభాతవార్త :** ఆరుసార్లు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపినందుకు ధర్మపురి నియోజకవర్గాన్ని మంత్రిగా అన్నివిధాలా అభివృద్ది చేశానని, మరోసారి ఆశీర్వదిస్తే అంతకుమించిన అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని, రాబోయే శాసన సభ ఎన్నికలలో బిఆర్ఎస్‌ను మంచి మెజార్టీ అందించి తనను ఆశీర్వదించాలని మంత్రి, ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండలంలోని ఆరవెల్లి, దోమలకుంట, సుద్దపల్లి గ్రామాలలో ప్రజా ఆశీర్వాద యాత్ర, ఎన్నికల ప్రచారం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. మహిళలు ఆయనకు నుదిట తిలకం దిద్ది ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటా తిరుగుతూ బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. తన పదవి కాలంలో 14 ఎళ్ల నుంచి చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ఆయన ప్రజలకు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, మురికి కాలువలు, సంఘ భవనాలు, వైకుంఠధామాలు నిర్మించామని, పల్లె పకృతి వనాలు అందుబాటులోకి తెచ్చమన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రంలో కూడ ఆమలు కావటం లేదని తెలిపారు. ఎన్నికలు వచ్చాయంటే కొందరు నాయకులు ప్రజాక్షేత్రంలోకి వచ్చి హడావుడి చేస్తారని ప్రజలు వారిని నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్ రావు, ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, సంచర్ల వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మంత్రి వేణుగోపాల్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, నాయకులు ఉప్పులంచ లక్ష్మణ్, బాలసాని నిహారిక శ్రీనివాస్, నేరేళ్ల హారిక గంగాధర్, తిర్మని నర్సింహారెడ్డి, గాలిపెల్లి సత్తయ్య, ఇరుగురాల ఆనంద్, కోరుకంటి రాజేశ్వర్ రావు, ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, సాయిని రవి, అన్నెమల్ల కాంతయ్య, సుంకరి మమత రవి, తోడేటి లోకేష్ యాదవ్, నామ సురేందర్ రావు, పూల్లూరి సత్యనారాయణ, మాదారావు కర్ణాకర్ రావు, తాటిపాముల రాజు, గండ్ర ప్రవీణ్ రావు, సంజీవ రెడ్డి, జానీ పాషా, సంజీవ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెల్మ సత్యనారాయణ రెడ్డి, రహీం, పలుమారు విజయ్ యాదవ్, తడగొండ సాగర్, షేక్ షకీల్, సోల్లేటి సంతోష్, నాగుల రాజశేఖర్ గౌడ్, జేరిపోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తంగళ్లపల్లిలో మంత్రి కేటిఆర్ ప్రచారం

- కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరిన కెటిఆర్



**తంగళ్లపల్లి, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మంత్రి కెటిఆర్ పార్టీ నేతలతో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ప్రతీ ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో మరోసారి గెలిపించాలని ఓటర్లను కోరారు. సిరిసిల్ల నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తానని పేర్కొన్నారు. ఈయన వెంట ఎంపిపి పడగల మానస, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పూసపల్లి సరస్వతీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ఎంపిటిసి కోడి అంతయ్య, ప్యాక్స్ వైస్ ఛైర్మన్ ఎగుమామిడి వెంకట రమణ రెడ్డి, ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతి, ఎఎంసి డైరెక్టర్ సద్ద రోజా, జాగృతి అధ్యక్షుడు రామ గౌడ్, మహిళా నాయకులు కోడం సంధ్యారాణి, మోర నిర్మల, వార్డు మెంబర్లు క్యారం జగత్, రెడ్డి పరుశ రాములు, బిఆర్ఎస్ నాయకులు భానుమూర్తి, అసాని శ్రీకాంత్ రెడ్డి, కడారి నవీన్ రెడ్డి, నేరెళ్ల అనిల్‌గౌడ్, పసుల దుర్గయ్య తదితరులున్నారు.

# పోలీసుల త్యాగాలు మరువలేనివి

- ఘనంగా రక్తదానం శిబిరం - జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పోలీసుల త్యాగాలు మరువలేనివని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో ప్లాగ్ డే సందర్భంగా శుక్రవారం స్థానిక విరూపాక్షి ఫంక్షన్ హాల్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ హాజరై పోలీస్ అధికారులు,రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.పోలీస్ అమరవీరులను స్మరిస్తూ మౌనం పాటించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో కర్తవ్యమే లక్ష్యంగా ప్రాణత్యాగం చేసి అమరులైన పోలీసులను ఈ సమాజం ఎప్పటికీ మరువదని,వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ ప్లాగ్ డే నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ప్రజల ధన,మాన,ప్రాణాలను కాపాడుతూ సంఘ విద్రోహ శక్తుల చేతుల్లో బలైన అమరులైన పోలీస్ వీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి ప్రతి ఒక్కరు రక్తదానం చేసే విధంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డిఎస్పీలు,సిఐలు,ఎస్సైలు,సిబ్బంది వారి వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు రక్తదానం చేసే విధంగా అవగాహన కల్పించడం జరిగిందని వివరించారు.జగిత్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీతో పాటుగా కరీంనగర్ జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ సిబ్బంది,స్థానిక బ్లడ్ బ్యాంక్ వైద్యులు,సిబ్బంది సహకారం పట్ల జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ కృతజ్ఞతలు తెలిపారు.రెగ్యులర్ పోలీసింగ్‌తో పాటు ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని ఆదుకునేందుకు ఎంతోమంది వ్యాధిగ్రస్తులకు రక్తం చాలా అవసరం వారికి సహాయం కోసం అమరవీరుల స్మరకర్థం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సుమారు 300 మంది పోలీస్ అధికారులు,సిబ్బంది,బిఎస్ఎఫ్ సిబ్బంది,జిల్లాలోని యువకులు,పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న 60 సంవత్సరాల ఎఎస్సై చంద్రశేఖర్ రక్తదానం చేసినందుకు మరి అదేవిధంగా ఎక్కువసార్లు రక్తదానం చేసిన యువకులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు ప్రభాకర్‌రావు, భీంరావు, డిఎస్పీలు రవీంద్రకుమార్, వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు నటేష్, కోటేశ్వర్, రమణమూర్తి, ఆరిఫ్ అలీఖాన్, ఆర్ఐలు, వేణు, రామకృష్ణ, జనిమియా, ఎస్సైలు,జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ మంచాల కృష్ణ,కార్యనిర్వాహక కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, పోలీస్ బిఎస్ఎఫ్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

# నేడు రాజన్న ఆలయం మూసివేత

**వేములవాడ, ప్రభాతవార్త:** నేడు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని రాహు గ్రస్త చంద్ర గ్రహణం సందర్భంగా సాయంత్రం 4గంటల 15 నిమిషాల తరువాత మూసివేయనున్నారు. తిరిగి 29వ తేదీ ఆదివారం రోజున ఉదయం 6గంటలకు పుణ్య వచనం, ఆలయ సంప్రోక్షణ సుప్రభాతం, ఆలయ శుద్ధి, ప్రాతక్కాల పూజ తరువాత భక్తులకు స్వామివారి దర్శన ప్రవేశం కల్పిస్తారు. భక్తులు గమనించాలని ఆలయ అధికారులు కోరారు.

# నేడు కొండగట్టు అంజన్న ఆలయం మూసివేత



**మల్యాల, ప్రభాత వార్త:** సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా శనివారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం మూసివేస్తున్నట్లు ఆలయ ఈవో వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు ఆలయ ద్వారాలను మూసివేసి మర్నాడు ఆదివారం తెల్లవారుజామున 5 గంటలకు సంప్రోక్షణ అనంతరం ఆలయాన్ని తెరవనున్నట్లు ఆయన తెలిపారు. చంద్రగ్రహణం మూలంగా ఆలయం మూసివేస్తున్నందున భక్తులు గమనించాలని ఆయన కోరారు.

# ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించుకోవడం.. మన అందరి బాధ్యత.. సిపి సుబ్బారాయుడు

- బిఎస్ఎఫ్ కంపెనీలకు హుజూరాబాద్‌లో మహిళల మంగళహారతులు, ఊరేగింపు



**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కొద్ది రోజుల్లో జరుగనున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికలు పట్టణాలలో, గ్రామాలలో ప్రజాస్వామ్యబద్దంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవడం మన అందరి బాధ్యత అని, దానికి ప్రతి ఒక్క పౌరుడు తమ వంతు విధిగా సహకరించాలని కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రానికి రెండు కంపెనీల బిఎస్ఎఫ్ బలగాలు హుజురాబాద్ చేరుకోవడంతో సిపి సుబ్బారాయుడు, ఎసిపి జీవన్‌రెడ్డి, సిఐ శ్రీనివాస్‌లు హుజురాబాద్ పట్టణ ప్రముఖులు, మహిళలు ఆశేశంగా తరలివచ్చి మంగళహారతులతో స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలకు స్వాగతం పలికారు. మేళతాళాలతో పట్టణ పురవీధుల గుండా ప్లాగ్ మార్చ్ నిర్వహించి, అన్ని వర్గాల ప్రజల్లో మేమున్నమంటూ భరోసా కల్పించారు. అనంతరం కరీంనగర్ సిపి సుబ్బారాయుడు విలేకరులతో మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాకు ఇప్పటికి తొమ్మిది కంపెనీల బిఎస్ఎఫ్ బలగాలు వచ్చాయని, జమ్మికుంట రెండు కంపెనీలను, హుజురాబాద్‌కు రెండు కంపెనీలను కేటాయించడం జరిగిందన్నారు. మరో నాలుగు కంపెనీల బలగాలు రానున్నాయని, ఎలాంటి భయందోళనలకు, బావోద్వేగాలకు తావులేకుండా ప్రజాస్వామ్య బద్దంగా ప్రతిపౌరుడు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, అక్కడ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని, సిపి సుబ్బారాయుడు తెలిపారు. ఎలాంటి అసాంఘిక శక్తులకు కాలుమోపే అవకాశం ఇవ్వకుండా భద్రత దళాలకు అనువునవున సహకరిస్తూ వారి వారి గ్రామాలలో, పట్టణాలలో ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవడమే మన లక్ష్యమని సిపి సుబ్బారాయుడు పేర్కొన్నారు. కంపెనీ కమాండెంట్లకు పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలు కప్పి ప్రజలు స్వాగతం పలకడం హర్షనీయమన్నారు.



# నిబంధనల మేరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి

**కరీంనగర్, ప్రభాతవార్త:** ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిబంధనల మేరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ధాన్యం కొనుగోలు కేంద్రల నిర్వహకులు, రైస్ మిల్లర్లు, ధాన్యం రవాణ కాంట్రాక్టర్లు, అధికారులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వరి ధాన్యం కొనుగోలు త్వరగా ప్రారంభించాలని, ఎటువంటి తరుగు తీయకుండా మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోవాలని, మిల్లర్లకు ప్యాడి క్లీనర్ల ద్వారా శుభ్రపరిచిన ఎఫఎక్యూ నిబంధనల ప్రకారం ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు. అన్ని కేంద్రాల్లో ఎల్రక్టానిక్ తూకం మిషన్లు, టార్పాలిన్లు, గన్ని బ్యాగులు, అన్ని మౌళిక వసతులు ఉండేలా చూడాలని పిఎసిఎస్, సీఈఓలు, ఎపిఎంలు ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వహకులను కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం నిలువ లేకుండా ధాన్యాన్ని తరలించేలా మిల్లర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిసిఎస్ఓ, డిఎం సివిల్ సప్లై, డిఎఓ, డిఎంఓ, పిడి ఆర్డిఓ, డిసిఓ, మండల ప్రత్యేక అధికారులు, పిఎసిఎస్ సీఈఓలు, డిఆర్డిఓ, ఎపిఎంలు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.